# త్యాగరాజ ఆరాధనోత్సవాలు

**సూర్య వేములవాడ**



(వివరాలు 2లో)

కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 02 ఫిబ్రవరి 2024 10పేజీలు



# పంచాయతీలకు ప్రత్యేక అధికారుల కేటాయింపు



## - శుక్రవారంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన
## - ప్రత్యేక అధికారి, కార్యదర్శులకు జాయింట్ చెక్ పవర్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 1తో సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఈ నేపథ్యంలో పంచాయతీలకు ప్రత్యేక అధికారులను కేటాయిస్తూ డిపిఓ గురువారం ఉత్తర్వులను జారీ చేశారు. తమ పదవీ కాలము పొడిగించాలని సర్పంచులు పెట్టుకున్న మొరను ప్రభుత్వం ఆలకించలేదు. పార్లమెంట్ ఎన్నికల తరువాతే సర్పంచ్ ఎన్నికలు జరిపే అవకాశం ఉంది. సర్పంచుల పదవీకాలం ఫిబ్రవరి 1తో ముగిసిన సందర్భంగా శుక్రవారం నుండి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. ఫిబ్రవరి 2 న ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలలో బాధ్యతలు చేపట్టనున్నారు. సుమారు ప్రత్యేక అధికారుల పాలన 6 నెలల వరకు కొనసాగనున్నట్లు తెలుస్తుంది. ప్రత్యేక అధికారులకు, గ్రామ కార్యదర్శులకు సంయుక్తంగా డిజిటల్ లు కేటాయించ నున్నట్లు తెలిసింది. గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి గ్రామ కార్యదర్శి ప్రత్యేక అధికారులకు జెయింట్ అకౌంట్ చెక్ పవర్ ద్వారా వాటిని ఖర్చు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. (మిగతా 2లో)

# సర్పంచులు ఆందోళన చెందవద్దు

## - ప్రతి పైసా బకాయి ప్రభుత్వం చెల్లిస్తుంది
## - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

పదవి పూర్తి చేసుకున్న సర్పంచులు ఆందోళన చెందవద్దని, ప్రతి పైసా బకాయి ప్రభుత్వం చెల్లిస్తుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయితీ పాలక వర్గ సన్మానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ పంచాయతీలో చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ కొనుగోలు చేయాలని సూచన చేసి, నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామ పంచాయితీపై ఆర్థిక భారం మోపిందన్నారు. మిషన్ భగీరథ నీరు తాగేందుకు అనుకూలంగా లేకపోవడంతో తాగునీరు కోసం డబ్బా నీరు కొనుగోలు చేసుకొని తాగున్నారని అన్నారు. పంచాయితీలకు నిధులు మంజూరు చేస్తేనే ఆశించిన గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమన్నారు..గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, డంపింగ్ యార్డు, హరితహారం, (మిగతా 2లో)



# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని చెప్పారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా (మిగతా 2లో)

# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం

## - జిల్లాలో 45 మంది బాల కార్మికులకు విముక్తి
## - జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహిం చడం జరిగిందన్నారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్- ఇన్స్ పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక మహిళ కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్ తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు . ఇందులో భాగంగా ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని ఇందులో 45 మంది బాలకార్మికులను గుర్తించి CWC (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) (మిగతా 2లో)

# అక్రమంగా భూకబ్జాకు పాల్పడిన కార్పొరేటర్ ఇంటిలో సోదాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అక్రమంగా భూకబ్జాకు పాల్పడిన 21వ డివిజన్ (సీతారాంపూర్ ) కార్పొరేటర్ జంగిలి సాగర్ అరెస్ట్ కాబడి, సంబంధిత గౌరవ కోర్టులో హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించినందున, ప్రస్తుతం కరీంనగర్ జైలులో ఉన్నాడు. అంతేకాకుండా వరుస నేరాలకు పాల్పడుతూ అక్రమంగా ప్రజలని బెదిరింపులకు గురిచేస్తూ భూకబ్జాలకు పాల్పడుతున్నందున రెండు రోజుల క్రితమే అతనిపై కొత్తపల్లి ఎస్సై అభ్యర్థన మేరకు కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు రౌడీషీట్ ని కూడా తెరిచిన విషయం విదితమే.ఇదిలా ఉండగా తదుపరి విచారణ కోసమై కరీంనగర్ రూరల్ పోలీసులు జైలు నుండి గురువారం ఉదయం 10 గంటల నుండి శుక్రవారం ఉదయం 10 గంటల వరకు 24 గంటల పోలీసు కస్టడీలోకి తీసుకున్నారని తెలిసింది. ఈ విచారణలో భాగంగా (మిగతా 2లో)



# అధికారులు, సిబ్బందిలో క్రీడలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపుతాయి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ -మూడు రోజుల పాటు హెూరాహెూరిగా సాగిన సిరిసిల్ల పోలీస్ ప్రీమియం క్రికెట్ లీగ్.**

**-ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన డి జి బ్రేవ్ సోల్జియర్స్ జట్టు**





**సూర్య రాజన్న సిరిసిల్ల.**
నిరంతరం విధి నిర్వహణలో బిజీగా ఉండే అధికారులు సిబ్బందిలో క్రీడలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపుతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన పోలీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు ఎస్పీ హాజరయ్యారు ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్లో విజేతగా నిలిచిన వారికి టోపీ అందజేశారు. ఆసక్తికరంగా ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన బిజీ బ్రేవ్ సోల్జియర్స్ టీమ్ సిరిసిల్ల స్ట్రైకర్స్ జట్టు పై విజయం సాధించింది. డీజీ బ్రేవ్ సోల్జియర్స్ టీమ్ నిర్ణీత 12 ఓవర్లలో 74 పరుగులు చేసి అల్ ఔట్ కాగా, సిరిసిల్ల స్ట్రైకర్స్ టీమ్ 12 ఓవర్లలో 74 పరుగులు చేయగా మ్యాచ్ డ్రా గా ముగిసింది. అనం తరం సూపర్ ఓవర్ లో డీజీ బ్రేవ్ సోల్జియ ర్స్ జట్టు 6 బంతుల్లో 14 పరుగులు చేయగా సిరిసిల్ల సోల్జియర్స్ టీమ్ కూడా 6 బంతుల్లో 14 పరుగులు చేసి డ్రా చేయగా టాస్ రూపంలో డీజీ బ్రేవ్ సోల్జియర్స్ టీమ్ ను విజేతగా నిర్ణయిం చారు. జిల్లా ఎస్పీ విన్నర్ టీమ్ సభ్యుల ను, రన్నర్ టీం సభ్యులను, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్మెన్, లను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో సర్కిల్ వారిగా, ఆర్ హెడ్ క్వార్టర్, అన్ని విభాగాలు కలుపుకొని 8 టీములు సిరిసిల్ల పోలీస్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నాయన్నారు. ఆటలో గెలుపోటములు సహజం అని, గేమ్ స్పిరిట్ తో క్రీడలు ఆడాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి బాగా మేలు చేస్తాయని, సమయం దొరికినప్పుడల్లా సిబ్బంది, అధికారులు వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. త్వరలో సిరిసిల్ల పోలీస్ ప్రీమియం లీగ్ సీజన్-01 నిర్వహించడం జరుగుతున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ లు రఘుపతి, అనిల్ కుమార్, శశిధర్ రెడ్డి, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం

(మొదటి పేజి తరువాయి)

ముందు హాజరుపరచడం జరిగిందన్నారు. 45 మంది బాలకార్మికులలో తెలంగాణా రాష్ట్రానికి చెందిన 18 మందిని రిహాబిలిటేషన్ సెంటర్ కి తరలించి వారిని స్కూల్స్ లో జాయిన్ చేయగా ఇతర రాష్ట్రాలకు చెందిన 27మందినీ వారి రాష్ట్రాలకు పంపించి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుంది అని, ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల కార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# అక్రమంగా భూకబ్జాకు పాల్పడిన కార్పొరేటర్ ఇంటిలో సోదాలు

(మొదటి పేజి తరువాయి)

పోలీసు కస్టడీలోకి తీసుకున్న, జంగిలి సాగర్ పై నమోదు చేసిన కేసులకు సంబంధించిన మరింత విలువైన సమాచారం సేకరించేందుకు కరీంనగర్ లోని సీతారాంపూర్ లో గల అతని ఇంటిలో గురువారంనాడు కరీంనగర్ రూరల్ పోలీసులు సోదాలు నిర్వహించి పలు కీలక డాకుమెంట్స్ ని సీజ్ చేసారని సమాచారం.

# వాహనానికి సంబంధించిన అన్నీ సరైన ధ్రువపత్రాలు కలిగివుండాలి

**- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
వాహనానికి సంబంధించిన అన్నీ సరైన ధ్రువపత్రాలు కలిగివుండాలని కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు. కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు వరుస స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ గురువారం నాడు కరీంనగర్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసులు ఆటోల పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు,పొల్యూషన్, ఇన్సూరెన్సులు లేని ఆటోలను గుర్తించి వాటిని సీజ్ చేసి వారికి ఈ చలాన్ ద్వారా జరిమానాలు విధించామన్నారు. అంతేకాకుండా అప్పటికప్పుడు వారి ఆటోలపై గల జరిమానా రుసుము మీసేవ లేదా ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వానికి చెల్లించేలా , తదితర ధ్రువపత్రాల నమోదు చేసిన పిదపే సదరు ఆటోలను వదిలిపెట్టేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు 49 ఆటోలను గుర్తించి పట్టుకున్నామన్నారు. కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ఆటో నడిపే వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్సు తో పాటుగా వాహనానికి సంబందించిన అన్నీ సరైన ధ్రువపత్రాలు కలిగివుండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినటువంటి వాహనదారులని గుర్తించడమే కాకుండా వారికి ఈ చలాన్ ద్వారా జరిమాన కూడా విధిస్తామన్నారు. కరీంనగర్ లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ లు ఇకపై నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటించకుండా పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్ తో పాటుగా సబ్ ఇన్స్పెక్టర్ ఇషాక్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కల్ల కపటం ఎరుగని చిన్నారులకు చేయుతనిద్దాం

**- మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్**



**సూర్య-గోదావరిఖని:**
పాపం, పుణ్యం, కష్టం, సుఖం అంటే ఏమీ ఎరుగని అమాయకపు పిల్లలే రేపటి ప్రపంచపు భాగ్యవిధాతలు అని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ఎల్.నాగేశ్వర్, సింగరేణి అర్జీ-1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. రామగుండం పట్టణంలోని తబితా ఆశ్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అధ్యక్షతన ఘనంగా ఆశ్రమంలోని పిల్లల సామూహిక పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా మాజీ మంత్రి దివంగత మాతంగి నర్సయ్య 79వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కుటుంబ సభ్యులు మాతంగి సునిత, ఉదయ్, అజయ్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాతంగి నర్సయ్య జయంతి సంద్భంగా పిల్లలకు నూతన వస్త్రాలు అందించి సామూహిక పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పిల్లలతో మాతంగి కుటుంబ సభ్యులు, కార్యక్రమానికి హాజరైన అతిథులు పిల్లలతో బారీ కేక్ కట్ చేయించి, అనంతరం కోదండ రామాలయం పూజారి శశి, పాస్టర్ జోయల్ జోసఫ్ పిల్లలను ఆశీర్వదించారు. తదుపరి పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేశారు. అదే విధంగా సామాజిక కార్యకర్త మరుపెల్లి నవీన్ మిత్ర బృందం ద్వారా పిల్లలకు దుప్పట్లు, రగ్గులు, టవెల్స్, ఇన్నర్స్, కార్పెట్స్ దుస్తులు అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు రావుఫ్ ఖాన్, కమలాకర్, సుగుణ, సింగరేణి అధికారులు అంజనేయ ప్రసాద్, వీరారెడ్డి మాతంగి కుటుంబ సభ్యులు అవునురి రాజేశం, చెల్పూరి సత్యం, బైరెడ్డి శ్రీనివాస్, వట్టుకురి శ్రీనివాస్, నజీమ్, సన్నీ, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు ప్రత్యేక అధికారుల కేటాయింపు

(మొదటి పేజి తరువాయి)

**కాల్వ శ్రీరాంపూర్ ప్రత్యేక అధికారులు.**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉన్నవి. అందులో అంకంపల్లి గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఏఈఓ రాజు, ఆరేపల్లి గ్రామానికి హెల్త్ సూపర్వైజర్ ఎస్ సరోజన, ఆశన్నపల్లి గ్రామానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వాతి, చిన్నరాతుపల్లి గ్రామానికి పంచాయతీరాజ్ సూపరిండెంట్ పొలు సురేష్, ఇదిలాపూర్ గ్రామానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి, గంగారం గ్రామానికి తహసిల్దార్ ఎండి జహీద్ పాషా, ఇప్పలపల్లి గ్రామానికి సీనియర్ అసిస్టెంట్ ఆర్ రవి, జాఫర్ ఖాన్ పెట్ గ్రామానికి ఏఈఓ సిహెచ్ రమేష్, కిష్టంపేట్ గ్రామానికి నాయబ్ తహసిల్దార్ కే ధీరజ్ కుమార్, కునారం గ్రామానికి ఎంపీడీవో కె రామ్మోహన చారి, లక్ష్మీపూర్ గ్రామానికి ఏ ఈ ఓ కే శ్రీనివాసరెడ్డి, మడిపల్లి గ్రామానికి జూనియర్ అసిస్టెంట్ ఎండి హుస్సేన్,మడిపల్లి కాలనీ గ్రామానికి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నరసయ్య, మల్యాల గ్రామానికి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఎన్ ప్రవళిక, మంగపేట గ్రామానికి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ జి సునీత, మిర్జంపేట్ గ్రామానికి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ జి సురేష్, మొట్లపల్లి గ్రామానికి ఎంపీ ఓ ఎస్ గోవర్ధన్, పందిళ్ళ గ్రామానికి హెల్త్ విస్తరణ అధికారి కే శ్రీనివాస్, పెద్దంపేట్ గ్రామానికి ఏ ఈ ఓ పూర్ణచందర్, పెద్దరాతుపల్లి గ్రామానికి రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ బి చంద్రకళ, పెగడపల్లి గ్రామానికి మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎంఏ రాహుప్, శ్రీరాంపూర్ గ్రామానికి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాగయ్య, తారుపల్లి గ్రామానికి ఇరిగేషన్ ఏఈ వి శర్వాన్ కుమార్, వెన్నంపల్లి గ్రామానికి ఏవో డి నాగార్జున లను కేటాయిస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

# సర్పంచులు ఆందోళన చెందవద్దు

(మొదటి పేజి తరువాయి)

గ్రామ పంచాయితీ భవన నిర్మాణాలు, పాఠశాలల్లో గదుల నిర్మాణం, సీసీ రోడ్లు, మురికికాలువల నిర్మాణం వంటి పథకాలకు జాతీయ ఉపాధిహామీ నిధులే ఆధారమయ్యాయని తెలిపారు. పంచాయితీలకు రావాల్సిన ప్రతి పైసా బకాయి చెల్లించే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్సీ జీవన్రెడ్డి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయితీల రిజర్వేషన్లపై మార్పు చేయడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికలు జాప్యం జరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఊరూరా తారు రోడ్డు వేసినం. అవసరమైన చోట బైపాస్ రోడ్డు వేసినం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు మంజూరు చేస్తామని జీవన్రెడ్డి హామీ ఇచ్చారు. మాస్టర్ ప్లాన్తో ఆందోళన చెందిన ప్రజలకు భరోసా ఇస్తున్నా జగిత్యాల పరిసర గ్రామాలకు సంబంధం లేకుండ జగిత్యాల పట్టణానికి మాత్రమే మాస్టర్ ప్లాన్ పరిమితం చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని, ఇప్పటికే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వరకు ఉచిత వైద్యసదుపాదయం అమలు చేస్తోందని అన్నారు. త్వరలో 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తామని. పెన్షన్ రూ.4000లకు పెంచారామని, ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. పెళ్లి సాయం కింద రూ.1లక్షకు అదనంగా తులం బంగారం ఇవ్వాలనే ఆలోచనే తనదేనని ఎమ్మెల్సీ జీవన్రెడ్డి అన్నారు. నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.8లక్షలు మంజూరు చేస్తామని అన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

(మొదటి పేజి తరువాయి)

ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 29వ తేది వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐ.పి.ఎస్., తెలిపారు.

# త్యాగరాజ ఆరాధనోత్సవాలు

**సూర్య వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న త్యాగరాజ ఆరాధనోత్సవాల భాగంగా గురువారం ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగించారు. ఆలయంలో ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. కళాకారులకు స్వామి వారి ప్రసాదాలు అందించి సత్కరించారు.

# ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని మార్కండే కాలనీకి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి బర్కం చరణ్ తేజ (24) గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే చరణ్ తేజ హైదరాబాదులోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదవగా, ఫైనల్ ఇయర్కు సంబంధించి బ్యాక్ లాగ్స్ ఉండడంతో మానసిక ఒత్తిడికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై స్థానిక వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హైకోర్టు తీర్పును ప్రభుత్వం గౌరవించాలి

**- తెలంగాణ ఎరుకల సంఘం**

**సూర్య, హుజురాబాద్**

ఎమ్మెల్సీల నియామకం విషయంలో హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం గౌరవించి నియమించిన ఎమ్మెల్సీల ప్రకటనలు విరమించుకోవాలని, ఎరుకల సంఘం నాయకుడు కుర్ర సత్యనారాయణకి న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు లు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎరుకల నాయకుడు, సామాజికవేత్త, బలహీన వర్గాల నాయకుడు, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణకి ఆయన సేవలను గుర్తించి గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీగా తీర్మానించి ఆమోదం కోసం గవర్నర్ వద్దకు పంపితే దానిని



రాజకీయ కోణంలో చూసి గవర్నర్ కావాలని తిరస్కరించడం బాధాకరమన్నారు. గవర్నర్ కోట ఎమ్మెల్సీగా నామినేటెడ్ కావడానికి సత్యనారాయణ కు లేని అర్హత ప్రొఫెసర్ కోదండరాంకు ఉన్న అర్హత ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, గవర్నర్ తమిళ్ సై గాని తెలుపాలని అన్నారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించిన నాయకులకు అనువుగా రాజకీయ కుట్రలో భాగంగా ఆపినట్లుగా గుర్తించి, తన తీర్పును హైకోర్టు స్పష్టముగా తీర్పు ఇవ్వకముందే కోర్టును ధిక్కరించి కాంగ్రెస్ ప్రభుత్వం వేరే ఇద్దరు వ్యక్తులకు ఎమ్మెల్సీలను ప్రకటించడం బాధాకరమైన విషయం అని అన్నారు. రాజ్యాంగ పరిరక్షకురాలిగా ఉండాల్సిన గవర్నర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించడం అంటే మా ఎరుకల జాతిని అవమానించినట్లుగా భావిస్తున్నామని అన్నారు. వెంటనే ప్రభుత్వం తన తీరును మార్చుకొని హైకోర్టు తీర్పును గౌరవించి తను ప్రకటించిన రెండు ఎమ్మెల్సీలను విరమించుకొని ఎరుకల నాయకుడు కుర్ర సత్యనారాయణకి న్యాయం జరిగేలా ఎమ్మెల్సీగా నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు కుతాడి కుమార్, కెమసారం సంపత్, రేవెల్లి రాజమౌళి, రేవెల్లి సమ్మయ్య, రేవెల్లి రవి, కుతాడి తిరుపతి, లోకిని శ్రీనివాస్, లోకిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిరాశపర్చిన బడ్జెట్



**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురుమనిపించిందన్నారు. 3 లక్షల కోట్లు బడ్జెట్ పెంచి చూపించినప్పటికీ 11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు చూపడం దేశ ఆర్థిక పరిస్థితికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. పేదరికం నుండి 25 కోట్ల మందిని బయట తీసుకొస్తే ఆకలి సూచికలో 102 వ స్థానం నుండి 107 వ స్థానానికి ఎలా దిగజారిందో చెప్పాలి.తగ్గుతున్న తలసరి ఆదాయం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిస్పృహల్లో ఉన్నారని వారి అభివృద్ధికి ఎలాంటి చర్యలు లేవన్నారు.సామాజిక భద్రతలో భాగంగా నాటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తొలగించే ప్రయత్నం కొనసాగిస్తుంది. అందులో భాగంగానే బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బడ్జెట్లోప్రతి సంవత్సరం నిధులు కోత పెడుతూ వస్తుంది. దేశవ్యాప్తంగా కూడు, గూడు, గుడ్డ లేని కోట్లాదిమంది ప్రజలు నేటికీ ఉన్నారని వారందరికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. మోడీ ప్రభుత్వం పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపాదన మొత్తం కూడా సంపన్నులకు, కార్పొరేట్లకు కట్టబెట్టింది. 10 సంవత్సరాల పాలనలో విద్యను వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.వేతన జీవులకు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ ఎదురయింది.అవినీతిని నిరోధించామని చెబుతున్నప్పటికీ దేశంలో ప్రభుత్వ గణాంకాలే అవినీతి పెరిగిందని ఉదాహరిస్తున్నాయన్నారు. మోడీ పాలన దేశ ప్రజలకు స్వర్ణ యుగం కాదని దేశాన్ని దివాలా తీయించిన యుగమని అభివర్ణించారు. నూటికి 60 శాతం ఉన్న రైతాంగాన్ని విస్మరించిందన్నారు. మొత్తంగా ఈ మధ్యంతర బడ్జెట్ దేశ ప్రజలను నిరాశ పర్చినబడ్జెట్ అన్నారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

**సూర్య - మానకొండూర్ :**

సర్పంచుల పదవి కాలం ముగిస్తున్న సందర్భంగా పాలకవర్గానికి, సిబ్బందికి గురువారం మానకొండూర్ మండల శ్రీనివాస్ నగర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి మధుమిత ఆధ్వర్యంలో సర్పంచ్ కొట్టే నీలమ్మ తో పాటు పాలకవర్గ సభ్యులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జగ్గయ్యపల్లె ఎంపిటిసి ఎరవేణి రామాంజనేయులు కార్యదర్శి మధుమిత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ పాలకవర్గం ఎంతగానో కృషి చేశారని తెలిపారు. రాజకీయాలలో పదవి విరమణ ఉండదని నిరంతరం ప్రజల్లో ఉండాలన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బేతి రాజయ్య, గ్రామ పంచాయతీల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లం శ్రీనివాస్,వార్డు సభ్యులు భాషవేణి నీలిమ, అమ్మిగల్ల సరిత, ఎరవేణి స్వప్న, అనవేని కుమార్, అనవేని రాజ్యలక్ష్మి, మెండె మహేష్, ఒర్సు మంగ, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## యువత కు క్రికెట్ క్రీడా సామగ్రి అందజేత

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం లోని పలువురు యవ క్రీడాకారులకు గురువారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి, గన్నేరువరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి పది వేలు విలువ చేసే క్రికెట్ క్రీడా సామాగ్రి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత ను క్రీడల్లో ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేశరాజు అనిల్, మంగరపు అనిల్, మురికి అజయ్, రాపోలు నవీన్, ముక్కెర అభిలాష్, దేశరాజు నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని విజయనగరం రెడ్డి రైతు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం నిర్వహించిన సంఘ సభ్యులు సమావేశంలో నిర్వహించిన ఎన్నికలో అధ్యక్షునిగా గుర్రం చంద్రారెడ్డి, ఉపాధ్యక్షునిగా ఉసికె రాజశేఖర్ రెడ్డి, డైరెక్టర్లుగా గుర్రం శంభులింగారెడ్డి ,గుర్రం తిరుపతిరెడ్డి, గుర్రం జగన్నాథరెడ్డి, యాళ్ళ మధుసూదన్ రెడ్డి, కళ్లెం తిరుపతిరెడ్డి ,మరిమడ్ల నారాయణ ,గడ్డం రాజేశ్వర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సంఘటితంగా ఉంటూ సమస్యల పై పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుర్రం భూమారెడ్డి, గుర్రం మల్లారెడ్డి, వెల్మ రాజిరెడ్డి, కొమ్ముల హన్మంతరెడ్డి, యాళ్ల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ పాలకవర్గంకు ఘన సన్మానం

**సూర్య, చొప్పదండి**

జనవరి 31తో పదవీకాలం పూర్తి చేసుకున్న మండలంలోని కాట్నపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను పంచాయతీ సిబ్బంది, అన్ని విభాగాల అధికారులతో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఈ ఐదేళ్ళ కాలంలో పాలకవర్గం చేసిన అభివృద్ధిని, సేవలను కొనియాడారు. అనంతరం పాలకవర్గ సభ్యులు వారికిచ్చిన ఈ అవకాశానికి గ్రామస్తులకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపల్లి లావణ్య, ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి కట్టెకొల తార లక్ష్మన్, కార్యదర్శి చిందం స్వరూప,వార్డు సభ్యులు బండారి యుగేందర్, కట్టేకోల పోచమల్లయ్య , పిట్టల కవిత, గన్ను జైపాల్ రెడ్డి, తాడ ఇందిరాదేవి, కడారి వీరయ్య, భక్తు లక్ష్మికుమార్, దుర్గం వసంత కో ఆప్షన్ సభ్యులు గాజంగి రాములు, చీకటి అనూష, గుర్రాల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య,కరీంనగర్ రూరల్**



ఎస్. జి.ఎఫ్. రాష్ట్ర స్థాయి టగ్ ఆఫ్ వార్ ఛాంపియన్షిప్ పోటీలకు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులను చైర్మన్ నరేందర్ రెడ్డి అభినందించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి క్రీడలు చాలా ఉపకరిస్తాయని వాటి ద్వారా విజయాలను సునాయసంగా సాధించవచ్చని అన్నారు,ఇటీవల కరీంనగర్ జిల్లా మానకొండూరులోని చెంజర్లలో నిర్వహించిన ఎస్ఎఫ్ జోనల్ స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటిలలో పాఠశాలకు చెందినటువంటి స్మరణి , వి.ఆర్యన్, 9వతరగతి, అసమాన ప్రతిభను కనబర్చడమే కాకుండా ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలకు ఎంపికయ్యారన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకుల వైఖరి సరికాదు

**సూర్య, హుజురాబాద్**



ప్రొఫెసర్ కోదండరాం కు ఎమ్మెల్సీ ఇచ్చిన విషయంలో టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు వారి వైఖరి సరికాదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కోదండరాం చేసిన కృషి ఎవరు మరువలేదని అన్నారు. జేఏసీ చైర్మన్ గా ఆయన ఎంతో కష్టపడి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని అన్నారు. అలాంటి వ్యక్తికి టిఆర్ఎస్ నాయకులు పదవి ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇచ్చిందని, దానిని అభినందించాల్సింది పోయి పార్టీలు మారే దాసోజు శ్రవణ్ అడ్డగోలుగా మాట్లాడడం సరికాదని అన్నారు. కోదండరాంకి ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం పట్ల అన్ని వర్గాలు సంతోషం వ్యక్తం చేశాయని అన్నారు. ఇప్పటికైనా ఆయన విషయంలో టిఆర్ఎస్ నాయకులు తమ వైఖరి మార్చుకోవాలని ఆయన అన్నారు.

## కరాటే పోటీలలో సత్తా చాటిన హుజురాబాద్ విద్యార్థులు

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో ఓపెన్ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో హుజురాబాద్ పట్టణానికి చెందిన విద్యార్థులు సత్తా చాటి పథకాలు సాధించారు. బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ ఎస్.కె జలీల్ వద్ద శిక్షణ పొందిన ఎస్.కె షాదుల్లా బాబా గోల్డ్ మెడల్, మహమ్మద్ లతీఫ్ సిల్వర్ మెడల్ సాధించారు. కాగా అంతర్జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొని బహుమతులు సాధించిన విద్యార్థులను బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ ఎస్.కె జలీల్ లను గురువారం కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఖాలిద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్, కాకతీయ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, రిటైర్ ఎంఈవో జమదగ్ని, మహమ్మద్ అలీమ్, తులసి లక్ష్మణమూర్తి, కొలిపాక సమ్మయ్య, సందీప్ లు అభినందించారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

**సూర్య, వీణవంక**



సర్పంచ్ పదవి కాలం ముగిస్తున్న సందర్భంగా పాలకవర్గానికి, సిబ్బందికి గురు వారం వీణవంక మండలం కొండ పాక గ్రామ సర్పంచ్ ఆవాల అరుంధతి గిరిబాబు, ఉప సర్పంచ్ రామగుండం రాజ్ కుమార్ లు విచ్చేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి గ్రామ అభివృద్ధి పదానికి సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నల్ల మమత తిరుపతిరెడ్డి, కార్యదర్శి కామిశెట్టి శ్రీకాంత్, ఏఎన్ఎం రాజమణి, రాజేశ్వరి, ఆశా వర్కర్లు పానుగంటి శారద, మాధవి, మల్లేశ్వరి, కోడిపెల్లి జయంతి, గ్రామ పాలకవర్గం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు పిఎసిఎస్ చైర్మన్ రూ. 10,116 ల అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి 12 వ (పుష్కర) బ్రహ్మోత్సవాల కొరకు వీణవంక మండలం మామిడాలపల్లి పిఎసిఎస్ చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి – గీత దంపతులు 10,116 సమర్పించారు. వీరికి, వీరి కుటుంబ సభ్యులకు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆలయ చైర్మన్, కమిటీ దాచేపల్లి సత్యనారాయణ కోరుకున్నారు.

# పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటా

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల టౌన్**

పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా, డివిజన్, మండల, పట్టణాల ప్రతినిధులు జగిత్యాల ఎమ్మెల్యే ను కలిసి తమ సమస్యలను వివరించారు.అనంతరం అసోస యేషన్ ముద్రించిన 2024 డైరీలను, క్యాలెండర్లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి దశ,మలి దశ ఉద్యమాల్లో కేసీఆర్ తో వెంట నడిచిన పెన్షనర్లకు ప్రభుత్వ ఉద్యోగులతో



సమానంగా పీఆర్సీలో 43 శాతం పెంచిన విషయాన్ని గుర్తుచేశారు.ె ఎన్షనర్లకు 70 ఏళ్లకే ఖ్వా0టం పెన్షన్ అందించా రన్నారు. పెన్షనర్లకు ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతిపై ఆదాయపు పన్ను విధించడంపై పెన్షనర్స్ అసోసియేషన్ చేస్తున్న ఉద్యమాలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకొకపోవడము సరి కాదన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులను అభినం దించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ ఆద్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, సత్యనారాయణ, మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ, సంయుక్త కార్యదర్శి విట్ఠల్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోశాధికారి నర్సయ్య,జాయింట్ సెక్రటరీలు ఎం.డి.ఎక్బాల్,నారాయణ,, సయ్యద్ యూసుఫ్, హన్మాండ్లు, మల్యాల్ అధ్యక్షుడు యాకూబ్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, ప్రతినిధులు దేవేందర్ రావు,కండ్లే గంగాధర్, గంగారెడ్డి, మురలీదర్,,జిల్లా,వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## వేతన జీవులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

**సూర్య జగిత్యాల**



కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నూతనంగా ఒక్క వెసులుబాటు కూడా కల్పించలేదని, వేతన జీవులను పూర్తిగా నిరాశపర్చిందని టీఆర్టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతి సాయికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పన్నుల విధానంలో 80సి, 80డి, ఇంటి అద్దె,విద్య, గృహ రుణాలపై వడ్డీ తదితర మినహాయింపులు వర్తింపుజేయా లని మూడేళ్ళుగా సంఘాలు కోరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి, పన్నుల భారం తగ్గించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కాస్తయినా ఉపశమనం కలిగించాలని వారు కోరారు. ప్రత్యక్ష పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.

## విధి నిర్వహణలో ఆధునిక టెక్నాలజీ నైపుణ్యం సాధించాలి

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్..**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న ICJS, TSCOP, CCTNS ల కు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిందితులను అరెస్టు చేసేటప్పుడు ఇంటరాగేషన్ రిపోర్ట్ నందు నిందితుల యొక్క పూర్తి వివరాలు సేకరించి సిసిటిఎన్ఎస్ ప్రాజెక్ట్ లో నిందితుల క్వాలిటీ డాటా ఎంట్రీ చేయాలని అన్నారు. ఈ డాటా బేస్ ద్వారా ఎన్నో కేసులు ఛేదించవచ్చని తెలిపారు. రాబోవు తరాల వారికి డాటా ఎంతో ముఖ్యమని ఏ చిన్న తప్పిదం లేకుండా డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. ప్రస్తుతం పోలీసు శాఖ లో సాంకేతిక వ్యవస్థ కీలక భాగంగా ఉందని, ఎప్పటికపుడు వివరాలు ఆన్లైన్ లో సరైన విధంగా నమోదు చేస్తూ మరింత పటిష్టమైన వ్యవస్థ రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వృత్తి నైపుణ్యం లో రోజువారీ పురోగతి సాధించాలిని అన్నారు.అనతరం ICJS,TSCOP,CCTNS అప్లికేషన్ల పనితిరు కు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐటీ కోర్ సిబ్బంది అదికారులకు వివరించారు. శిక్షణ కార్యక్రమం లో అదనపు ఎస్పీ ప్రభాకర రావు, డీఎస్పీలు రవీంధ్ర కుమార్, రవీంద్ర రెడ్డి , మరియు సి.ఐ, ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా వీడ్కోలు వేడుకలు

**సూర్య, కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమయాన్ని వృధా చేయకుండా భవిష్యత్తులో అవసరమైన లక్ష్యాలను నిర్ణయించుకొని వాటి సాధన కోసం శక్తి వంతంగా కృషి చేయాలని సూచించారు.మార్చి నెలలో జరగబోయే పరీక్షలు ఉత్తమ ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్. చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలంటే ఏకాగ్రతతో చదవాలని సూచించారు.ఈ సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు చౌకి సుధా, గణేష్, రమేష్, సురేష్, రాజేందర్, వసంత లక్ష్మిరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో విద్యార్థులకు గురువారం అయ్యప్ప దేవాలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు చిదురాల నారాయణ గురు స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులను ప్రధానం చేశారు. 75వ గణతంత్ర దినోత్సవం రోజున నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులనుఅందించి అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ కున్న ప్రత్యేకత చాలా గొప్పదని, సనాతన ధర్మ హిందూ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడడంలో ఈ పాఠశాల ఎప్పుడు ముందుంటుందని, విద్యార్థులకు చిన్నప్పటినుంచే దైవం పట్ల హిందుత్వం పట్ల క్రమశిక్షణతో తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉపాధ్యాయులను గౌరవిస్తూ సమాజంలో ఒక మంచి మార్గంలో నడవడానికి, వారి భవిష్యత్తును బంగారు బాటలో వెళ్ళడానికి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నటువంటి ఈ పాఠశాల యొక్క అధ్యాపక బృందానికి, యాజమాన్యానికి ,విద్యాపీఠం యొక్క పెద్దలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అలాగే 26 జనవరి రోజున జరిగిన శోభయాత్రలో శిశుమందిర్ విద్యార్థుల యొక్క ఘోష్ పలువురిని ఆకట్టుకొందని అన్నారు.పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదు అని ఉదాహరణగా కోరుట్ల పట్టణ అయ్యప్ప ఆలయ అభివృద్ధి గురుంచి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు గోపు వెంకటేష్, సమితి సెక్రటరీ చెట్పల్లి శంకర్, ప్రభందాకారి నీలి శ్రీనివాస్, సమితి సభ్యులు, ఆచార్య బృందం పాల్గొన్నారు.

## ధర్మపురి నరసింహుని దర్శించుకోనున్న మంత్రి దామోదర రాజనర్సింహ

**సూర్య ధర్మపురి:**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి దామోదర రాజనర్సింహ నేడు కుటుంబ సమేతంగా దర్శించుకోనున్నట్లు దేవస్థాన ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. స్వామి వారి అభిషేకం, నరసింహ హోమంతో పాటు శ్రీ స్వామివారి కళ్యాణంలో వారు పాల్గొననున్నారు. అనంతరం ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షించనున్నారు.

## ఇంటర్మీడియట్ టాపర్ కు ప్రశంసలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా కేంద్రానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని షరీఫ్ ఉన్నిసాను కళాశాల అధ్యాపక బృందం మెడల్ తో సన్మానించి అభినందించారు. జగిత్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిఇసి సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని 2023 ఇంటర్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలలో 464 మార్కులతో జిల్లా టాపర్ గా ర్యాంకు సాధించింది. మంగళవారం కళాశాల లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో షరీఫ్ ఉన్నిసాను కళాశాల అధ్యాపకులు మెడల్ తో సత్కరించి అభినందించారు. రాబోయే పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించేలా వారిని ప్రోత్సహించడానికి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కళాశాల అధ్యాపకు లు తెలిపారు. షరీఫ్ ఉన్నిసాను కళాశాల విద్యార్థులు, మిత్రులు, బంధువులు అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంలోని వర్షకొండ గ్రామానికి చెందిన టూ వీలర్ మెకానిక్ ఆరేపల్లి అనిల్ అనారోగ్యం తో మృతి చెందటంతో మెట్ పల్లి కి చెందిన టూ వీలర్ మెకానిక్ పెద్ద సంఘం వారు మృతుని కుటుంబ సభ్యులకు పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మెకానిక్ సంఘం అధ్యక్షుడు భూస రాజేశ్వర్, ఉపాధ్యక్షుడు హరీష్, కార్యదర్శి సంజీవ్ లు పాల్గొన్నారు.

# పెన్షనర్లను నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్

**సూర్య జగిత్యాల**

గురువారం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన 2024-25కేంద్ర బడ్జెట్ పెన్షనర్లను తీవ్రంగా నిరాశ పరిచిందని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.గురువారంజిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ అసోసియేషన్ ఏడేళ్ళుగా ఉద్యమాలు చేస్తూ పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని కేంద్రప్రభుత్వంను కోరుతు న్నామన్నారు.గత ఏడు ఏళ్లుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జగిత్యాల,కరీంనగర్,పెద్దపల్లి,సిరిసిల్ల జిల్లాల్లో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కోరుతూ ప్రధాన మంత్రి కి,కేంద్ర ఆర్థికమంత్రి కి పోస్ట్ కార్డులపై వినతులు పంపుతున్నా ,కలెక్టర్,ఆర్డీవో కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తున్నా కేంద్రం పట్టించుకోకుండా ఉడడం శోచనీయమన్నారు..ప్రతి ఏటా ఫిబ్రవరి చివరి వారంలో గత ఏడేళ్లుగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య పిలుపు మేరకు జగిత్యాల జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా పెన్షనర్లు గత 7 ఏళ్ళుగా ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తున్నామని,.పెన్షనర్స్ జేఏసీ కేంద్ర చైర్మన్ గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రికి,ఎంపీలకు వినతిపత్రాలు సమర్పిస్తున్నామని,.ఈసారి కూడా తమ ఆశలు వమ్ము చేస్తే మళ్ళి మార్చి మొదటి వారంలో



ధర్నాలు ,వినతిపత్రాలు అందజేసి ,అలాగే ప్రధాన మంత్రికి,ేకంద్ర ఆర్థిక మంత్రికి పోస్ట్ కార్డులు పంపుతూ డిమాండ్ చేసామన్నారు. ఏదైనా సర్వీస్ చేయడానికి విధులు నిర్వర్తిస్తూ పొందే ఆదాయం పై పన్ను విధింపు సబబే. కానీ రిటైర్డ్ ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను విధించడం సరి కాదు. ఈ సారి కూడా కేంద్రం కరుణించలేదని ,మినహాయింపు పరిమితిని గత సంవత్సరం లాగానే రూ.7 లక్షలకు పరిమితం చేయడం,అట్టి పరిమితిని సైతమ్ ఉద్యోగులకు,పెన్షనర్స్ కు పెంచక పోవడం శోచనీయమన్నారు. పెన్షనర్లని ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు,చేసే వరకు మా ఉద్యమాలురాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయన్నారు.

# నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలి


## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సులోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నులిపురుగుల నివారణకు సంబంధిత అధికారులతో సమీక్షించారు. నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటితో రక్త హీనతతోపాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు.



నులిపురుగుల నియంత్రణ చాలా కీలకమైన అంశమని, దీని పట్ల ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి కేటాయించిన విధులను సమన్వయంతో కట్టుదిట్టంగా నిర్వహించి 1 నుంచి 19 సంవత్సరాల వయస్సులో గల పిల్లలందరికీ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మందులు అందించాలని అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఫిబ్రవరి 12న జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడి కేంద్రాలలో నులిపురుగుల నివారణ మందులు పంపిణీచేయడం జరుగుతుందని అన్నారు. ఫిబ్రవరి 12 నాడు అనారోగ్య కారణాలు, వివిధ ఇతర కారణాల వల్ల మాత్రలు వేసుకోని విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 19 నాడు అందించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఫిబ్రవరి 12న హాజరయ్యేలా చర్యలు



తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ కృపా బాయ్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ రవి సింగ్, వైద్య అధికారులు డాక్టర్ అప్పారావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జే. రంగారెడ్డి, మునిసిపల్ కమిషనర్లు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు.

### - పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి.

### - ఎంపీపీ సంపత్ యాదవ్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు అహర్నిషలు కష్టపడి చదివి, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్, తాహాసిల్దార్ ఎండి జాహీద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య లు కోరారు. గురువారం కాల్వశ్రీరాంపూర్ జడ్పీ హైస్కూల్లో మోటివేషనల్ స్పీకర్లు చాట్ల ఆగయ్య, ఎస్. పురుషోత్తంలతో కలిసి ఎసెస్సీ విద్యార్థినీ, విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూనేటి సంపత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళికా బద్ధంగా చదివినప్పుడు ఉత్తమ ఫలితాలు సాధించడానికి అవకాశముందన్నారు. పదో తరగతి చదివే పిల్లల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోందని, వారు రెగ్యులర్ గా తరగతులకు హాజరై, విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు అపారమైన బోధనానుభవం, విషయ పరిజ్ఞానమున్న అధ్యాపకులచే విద్యాబోధన చేయిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని ఎంఈఓ రాజయ్య కోరారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్లు చాట్ల ఆగయ్య, ఎస్. పురుషోత్తంలు పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించడానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, వారిని మానసికంగా సంసిద్ధులను చేశారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యధికంగా 10 జిపిఏ సాధించే విధంగా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, తాహసిల్దార్ జహెద్ పాషా, ఎంపీడీవో కె. రామ్మోహనాచారి, ఎంపిఓ గోవర్ధన్, మోటివేషనల్ స్పీకర్లు ఆగయ్య, పురుషోత్తం, మండలంలోని వివిధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించలేదని ఫిర్యాదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో ప్రోటోకాల్ పాటించకుండా పలు అభివృద్ధి పనులు ప్రారంభించారని ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య, ఎంపీటీసీ తీగల స్వప్న సమ్మయ్య గురువారం అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ కి ఫిర్యాదు చేశారు. ఎంపీడీఓ,ఎంపీఓ,సర్పంచ్ నిబంధనలు తుంగలో తొక్కారని, తమకు ఆహ్వానం లేకుండా ప్రారంభించారని ఆరోపించారు.

## పెద్దపల్లి మండల గ్రామాల వారిగా పంచాయితీలకు ప్రత్యేక అధికారులు వీరే...

**సూర్య-పెద్దపల్లి రూరల్:**

పెద్దపల్లి మండల%శీ% లోని గ్రామాల్లో పంచాయితీలకు ప్రత్యేక అధికారులు కేటాయించారు. వారిలో అప్పన్నపేట గ్రామానికి మధుసూదనా చారి (జనరల్ మేనేజర్), అందుగులపల్లి గ్రామానికి స్పందన (ఏఈఓ), భోజన్న పేట గ్రామానికి మనీషా రాథోడ్ ( ఎక్సైజ్ ఎస్సై), బొంపల్లి గ్రామానికి శివ ప్రసాద్ ( సీనియర్ ఇన్స్పెక్టర్ ), బ్రాహ్మణపల్లి గ్రామానికి సాంబయ్య (హెచ్ ఈ ఓ ), చీకురాయి గ్రామానికి వెంకటరమణ (సీనియర్ అసిస్టెంట్ ) , దేవునిపల్లి గ్రామానికి పుష్పవతి (ఐసిడిఎస్ సూపర్వైజర్), గోపయ్య పల్లె గ్రామానికి జ్యోతి (హార్టికల్చర్ ఏడి ), గౌ రెడ్డి పేట గ్రామానికి సువర్చల (ఏఈఓ), గుర్రంపల్లి గ్రామానికి రామ్మోహన్ (సూపరిండెంట్), హనుమంతుపేట గ్రామానికి నరేష్ (ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్), కనగర్తి గ్రామానికి సురేందర్ కుమార్ (మండల విద్యాధికారి ), కాపులపల్లి గ్రామానికి ప్రేమలత ( ఐసిడిఎస్ సూపర్వైజర్), కాసులపల్లి గ్రామానికి నవీన్ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), కొత్తపల్లి గ్రామానికి రాజ్ కుమార్ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ), కురుమ పల్లి గ్రామానికి తిరుపతి (డిప్యూటీ తాసిల్దార్), మారేడుగొండ గ్రామానికి మధు (ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్), మూలసాల గ్రామానికి ఇంతియాజ్ (గిరధ వార్), ముత్తారం గ్రామానికి అనూష (ఏఈఓ ), నిమ్మనపల్లి గ్రామానికి నవీన్ రావు (గిర్దవార్), నిట్టూరు గ్రామానికి అలివేణి (మండల వ్యవసాయ అధికారి ), పాలితం గ్రామానికి విజయ్ (ఏఈ ఇరిగేషన్ ), పెద్దబొంకూర్ గ్రామానికి కమలాకర్ (వెటర్నరీ డాక్టర్ ), పెద్ద కలవల గ్రామానికి రాజ్ కుమార్ (తహసిల్దార్), రాఘవపూర్ గ్రామానికి గంప రవీందర్ (చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ), రాగినేడు గ్రామానికి సునీత (అసిస్టెంట్ రిజిస్టర్), రాంపల్లి గ్రామానికి కల్పన (ఏఈఓ), రంగాపూర్ గ్రామానికి లింగా రెడ్డి (డిప్యూటీ స్టాటిటికల్ అధికారి ), సబితం గ్రామానికి సుదర్శన్ (ఎంపీ ఓ) తురకల మద్దికుంట గ్రామానికి ఏం రాజు (ఎంపీడీవో) లను కేటాయించారు.

## ఫోటోగ్రాఫర్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దపల్లి పట్టణంలో ఫిబ్రవరి 4న నిర్వహించే ఫోటోగ్రాఫర్స్ మేళా పోస్టర్ ను మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ నూనేటి సంపత్, ఎంపీడీవో రామ్మోహన్ చారి లు వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మండల వీడియో ఫోటోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు బైరి అచ్యుత్, ప్రధాన కార్యదర్శి తాత రాజు యాదవ్, కోశాధికారి దోమకొండ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి మంద తిరుపతి, కార్యవర్గ సభ్యులు ఎనగందుల నగేష్, ఉయ్యాల కరుణాకర్, పెండెం సతీష్, చిలుముల రాజేష్, లతోపాటు ఎంపీవో గోవర్ధన్, సర్పంచులు పొన్నమనేని దేవేందర్ రావు, కొనుకటి మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## లైన్స్ క్లబ్ ఎప్పుడు పేదలకు సేవ చేయడానికి పనిచేస్తుంది


**సూర్య, సెంటినరీ కాలనీ**



లైన్స్ క్లబ్ ఎప్పుడు పేదలకు సేవ చేయడానికి పని చేస్తుందని లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్మురి శ్రీనివాస్, లైన్స్ క్లబ్ మెంబర్ బెల్లం శ్రీనివాస్ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మధుసూదన్ భార్యకు కాలు విరిగిపోయి ఇబ్బంది పడుతున్నారని విషయం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్మురి శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగానే ఇట్టి విషయాన్ని బెల్లం శ్రీనివాస్ కి తెలియచేసారు. వెంటనే స్పందించిన లైన్స్ క్లబ్ మెంబర్ బెల్లం శ్రీనివాస్ 3 వేల రూపాయల నిత్యావసర సరుకులు వారి కుటుంబానికి అందజేశారు. లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ విషయం తెలిసిన వెంటనే స్పందించిన బెల్లంకొండ జ్యోతి శ్రీనివాస్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, లైన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, ఆర్జీ-3 లైజర్ ఆఫీసర్ గడ్డం శ్రావణ్ కుమార్, సివిల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బెల్లం జ్యోతిశ్రీనివాస్, డాక్టర్ శరణ్య మారుతి, తీగల శ్రీధర్ లు పాల్గొన్నారు.

## చిత్ర లేఖనం పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో జివిఆర్ సేన ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలో అనేక మంది చిన్నారులు పాల్గొన్నారు. దేశ భక్తి ప్రధాన అంశంగా తీసుకుని చిత్రాలు వేసిన చిన్నారులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలితంగా ఈ రోజు మన హక్కులు సాదించుకోగలిగామన్నారు. అలాగే భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్టు "రాజ్యాంగం కేవలం న్యాయవాదులు సమర్పించిన పత్రం కాదు. ఇది దేశ ప్రజల జీవితాలను నడిపే వాహనం దీని స్ఫూర్తి ఎల్లప్పటికీ నిలచి ఉంటుంది' అని అన్నారు. ఈ పోటీలకు ఆర్గనైజర్ గా పని చేసిన లైన్స్ క్లబ్ డైరెక్టర్ డా. శరణ్య ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన 12 మంది విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మొల్మురీ శ్రీనివాస్, లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ కళాధర్ రెడ్డి, డా.శరణ్య, జివిఆర్ సేన సభ్యులు మేకల మారుతి, అనవేని కుమార్, గొల్లపల్లి అభిలాష్, దొంతుల మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల సహకారం మరువలేము

### -ముగిసిన సర్పంచుల పదవీకాలం

**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామ ప్రజల సహకారం మరువలేమని కమాన్పూర్ మండలం గుండారం సర్పంచ్ ఆకుల ఓదెలు ఉపసర్పంచ్ రాచకొండ చంద్రమౌళి, జూలపల్లి సర్పంచ్ బోల్లపల్లి శంకర్ గౌడ్ కి, ఉపసర్పంచ్ పోలు దాసరి సాయి కుమార్, రామగిరి మండలం కలవచర్ల సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి , ఉపసర్పంచ్ వేము కనకయ్యలు అన్నారు. గురువారం ఆయా గ్రామ పంచా యతీ కార్యాలయాల్లో ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తయిన సంద ర్భంగా పాలకవర్గాన్ని పలువురు ఘనంగా శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాచకొండ లక్ష్మీ రవి, ఎంపీఓ శేషయ్య సూరి, వార్డు సభ్యులు దండే మహేశ్వరి కిషన్, రాచకొండ మనెమ్మ రాజమల్లు, బాపుజి, జంగిలి అంజి, గోస్కుల సమ్మక్క, రాములు, స్వామి, అవునూరి భాగ్యలక్ష్మి కిరణ్, గ్రామ కార్యదర్శి గొర్రెపల్లి నరేష్ గౌడ్, హెచ్ఎం రాజమౌళి, సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్, కారోబార్ రాచకొండ భీమరాజు, జూలపల్లి కారోబార్ బర్ల భూమయ్య, కలవచర్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టే సందీప్, పంచాయతీ కార్యదర్శి సాత శ్రీనివాస్, డాక్టర్ ధీరజ, అంగన్వాడీ టీచర్స్ వేముల రజిత, మైలాగని అనసూయ, రమాదేవి, ఏఎన్ఎంలు తార, తిరుమల, ఆశా వర్కర్స్ విజయ, స్వప్న, రాజ్యలక్ష్మి, శారద, కారోబార్ కనకయ్య, శ్రావణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### ఇచ్చిన నివేషణ స్థలాల పట్టాలకు

# భూమి కేటాయించాలని తహశీల్దార్ కు వినతి పత్రం

**- అర్హులైన పేద లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు భూమి కేటాయించాలి -జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్**

**సూర్య, జమ్మికుంట రూరల్**

అర్హులైన పేద లబ్ధిదారులకు ప్రభుత్వ%శ% ఇచ్చిన పట్టాలకు వెంటనే భూమి కేటాయించాలని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు నివేశన స్థలాలకు పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులందరికీ భూమి కేటాయించాలని జమ్మికుంట తహశీల్దార్ రజని కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ సైదాబాద్ గ్రామ పరిధిలో గల సర్వేనెంబర్ 234 లో గతంలో సైదాబాద్ గ్రామ ప్రజలకు పట్టాలు పంపిణీ చేశారని అన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల భూమి కేటాయింపు జాప్యం




కావడం జరిగిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గత మూడు నెలల క్రితం భూమి కేటాయింపు పత్రాలు ఇచ్చినప్పటికీ కూడా మోక్షం లేదని వారు గుర్తు చేశారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ%శ% కొరకు వాటికి కావలసిన సామాగ్రిని కొనుగోలు చేసి రోడ్డుపైన ఉన్నాయని వారు విచారణ వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు త్వరగా చొరవ తీసుకొని లబ్ధిదారులకు భూమి కేటాయించాలని వారు తహశీల్దార్ ను కోరారు. సైదాబాద్ గ్రామ ప్రజలు చాలా సంవత్సరాల నుండి ఈ భూ కేటాయింపు విషయంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం అర్హులైన పేద ప్రజలకు ఇచ్చిన పట్టాలకు భూమి కేటాయించాలని వారు కోరారు. గత ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందని, ఈ ప్రభుత్వం కూడా పేదల పక్షాన నిలవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, సైదాబాద్ మాజీ సర్పంచ్ పుప్పాల రాజారాం, ఉప సర్పంచ్ రాజయ్య, వార్డు సభ్యులు అరవింద్, సతీష్, మనోహర్, శాంత, లక్ష్మి, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లి గ్రామ ప్రజలకు జీవితకాలం రుణపడి ఉంటా

**- సర్పంచ్ రుద్రవరం లక్ష్మి - సాయికుమార్**


**సూర్య - మానకొండూర్ :**



ఐదేళ్ల పాలనలో వెల్ది గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ, పాలకవర్గానికి జీవితకాలం రుణపడి ఉంటానని, సర్పంచ్ పదవి కాలం ముగిసినప్పటికీ తమ వంతు సేవలను ప్రజలకు అందిస్తామని వెల్ది గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మి - సాయికుమార్ అన్నారు.. బుధవారం గ్రామంలో సుమారు 60 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మి - సాయికుమార్ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఓపెన్ జిమ్ సెంటర్, ప్రభుత్వ హైస్కూల్లో ప్రహరీ గోడ, డైనింగ్ హాల్, (ఎస్సీ) ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్, ప్రహరీ గోడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం(మాల) మరమ్మత్తులు, బీసీ కాలనీలో సిసి రోడ్లు, గౌడ సంఘ నూతన భవనం తో పాటు పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు నాపై నమ్మకంతో ఓటేసి సర్పంచిగా గెలిపించిన ప్రతి ఒక్కరికి జీవితకాలం రుణపడి ఉంటానని తెలిపారు. ఐదేళ్ల పాలనలో గ్రామంలో ప్రజల సహకారంతో ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ రుద్రవరం పద్మ - ప్రభాకర్, ఉప సర్పంచ్ ననుమాల రవీందర్, కార్యదర్శి సంపత్, వార్డు సభ్యులు నగునూరి ఇంద్ర ప్రసాద్, ననుమల బాబురావు, వెల్ది గంగారాం, పెంచాల రమ -నారాయణ, చింతల హేమలత రమేష్, గడమల్ల పద్మ ఆశయ, ఎద్ల సుగుణ రామస్వామి, రుద్రవరం కుమార్, కో ఆప్షన్ సభ్యులు గడమల్ల రాజయ్య, ఎద్ల కనక రెడ్డి, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతిలో నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలి

**సూర్య,ఎండపల్లి**



ఎండపల్లిగ్రామపంచాయతీ పరిధిలో నిధుల దుర్వినియోగం పై విచారణ జరపాలని కోరుతూ గ్రామానికి చెందిన మంతెన రాజు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఇప్పటివరకు చేయని పనులకు కూడా సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి నిధులు డ్రా చేశారని 15,16వ ఆర్థిక సంఘం నిధుల నుంచి సుమారు 3 కోట్ల రూపాయల వరకు నిధులు దుర్వినియోగం జరిగినట్టు ఆరోపించారు. గతంలో పంచాయతీ నిధులపై ఆర్టిఏ ద్వారా సమాచారం కోరగా తిరస్కరించారని ఆరోపించారు. నిధుల దుర్వినియోగంపై మాజీ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శుల పై జిల్లా పంచాయతి చేత విచారణ చేపట్టి నిధులను రికవరీ చేయాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## మడిపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, వైకుంఠధామాన్ని గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, గ్రామ ఉప సర్పం చ్ పోషిని సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు గ్రామ అభివృద్ధిలో మాకు సహాయ, సహకారాలు అందించి సహకరించిన అధికారులకు, పాలకవర్గానికి, గ్రామ ప్రజలకు, గ్రామపంచాయతీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాడి కార్పొరేషన్ నుండి గీతా కార్మికునికి రూ. 25 వేల ఆర్థిక సహాయం

**సూర్య, వీణవంక**



కొద్ది రోజుల క్రితం తాటి చెట్టు నుండి పడి మరణించిన వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉయ్యాల చందర్ వివరాలను సొసైటీ అధ్యక్షుడు బొంగుని ఎల్లయ్య గౌడ్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడగొని బుచ్చయ్య గౌడ్ కి వివరాలు పంపించగా ఈ వివరాలను తాడి కార్పొరేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్ ఐఎఎస్ కి పంపించారు. వెంటనే స్పందించి 25వేల చెక్కును సాంక్షన్ చేయగా ఈ చెక్కును బీసీ కార్పొరేషన్ ఆఫీసర్ ఉయ్యాల శ్రీలత కి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెడగొని బుచ్చయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొంగోని పెద్ద రాజయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల కొమురయ్య గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి బాలసాని సంపత్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు నల్లగొని రాజారాం గౌడ్, మండల అధ్యక్షులు దొమ్మేటి రాజమల్లు గౌడ్, ఉపాధ్యక్షులు మండల మేడగొని శ్రీనివాస్ గౌడ్, సొసైటీ అధ్యక్షులు బొంగోని ఎల్లయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు గట్టు కుమార్ గౌడ్, గౌరవ అధ్యక్షులు చింతల సమ్మయ్య గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పున్నం ప్రభాకర్ కి, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్ ఐఏఎస్ కి, ఎండి. ఉదయ్ కిరణ్ కి, లోన్ సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్ గౌడ్ కి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## కనపర్తి గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల పరిధిలోని కనపర్తి గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, సర్పంచ్ పదవి కాలం ముగిస్తున్న సందర్భంగా పాలకవర్గానికి, సిబ్బందికి గ్రామ సర్పంచ్ పర్లపల్లి రమేష్ ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ రమేష్, పాలకవర్గం కు గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి గ్రామ అభివృద్ధి పదానికి సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా అందరూ ప్రతి అభివృద్ధి పనులకు సహకరించారని, గ్రామంలో ప్రతి వాడకి వీధి దీపాలతో పాటు డ్రైనేజీ, సిసి రోడ్లు, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి స్వామి, ఉప సర్పంచ్ అల్లపురెడ్డి దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్యాం సుందర్ రెడ్డి, ఆలేటి శ్రీపాల్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, గ్రామ పంచాయితీ సెక్రటరీ పాలకవర్గం, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రత్యేక పశు వైద్య శిబిరాలు

**సూర్య, గొల్లపల్లి**



కోరుట్లలోని పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పశు వైద్య కళాశాల, పశు వైద్య, పశుసంవర్ధక శాఖ జగిత్యాల జిల్లా వారి సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగంగా ప్రత్యేక పశు వైద్య శిబిరాలు గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం, తిరుమలాపూర్, ఇబ్రాహీం పల్లి గ్రామాలలో గురువారం నిర్వహించారు. ఈ శిబిరాలలో 300 పశువులకు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన చికిత్సలను, 200 మెడిసిన్ చికిత్సలను, 10 శస్త్ర చికిత్సలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ ఈ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోరుట్ల వెటర్నరీ కళాశాల అసోసియేట్ తక్కళ్లపల్లి మాధవ రావు మాట్లాడుతూ కళాశాల నుండి అందించబడుతున్న వివిధ సేవలను రైతులకు వివరించారు. టి ఎస్ ఎల్ డి ఏ కరీంనగర్ ఈవో డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ కృతమ గర్భధారణ సక్సెస్ సెవెన్ వంటి వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంబిక, డాక్టర్ సురేష్, డాక్టర్ పరశురాములు, పశుసంవర్ధక శాఖ డాక్టర్లు డాక్టర్ తిరుపతి గౌడ్, డాక్టర్ బద్దం రాజేందర్, కళాశాల అధ్యాపకులు 67 మంది విద్యార్థులు, గొల్లపల్లి మండల పశువైద్యాధికారి రవీందర్, అసిస్టెంట్ సంధ్య, గోపాలమిత్ర చిట్యాల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ రాగం శంకరయ్య, ఎంపీటీసీ సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కాసారపు సత్తవ్వ రాజలింగం గౌడ్,కాంగ్రెస్ యువ నాయకులు ప్రవీణ్ గౌడ్, పాలకేంద్రం ప్రెసిడెంట్ బూస లింగయ్య, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## మహిళలు ధైర్యంగా ముందుకు రావాలి - తిరుమల

**సూర్య, హుజురాబాద్**



సమాజంలో సగానికి పైగా ఉన్న మహిళలు అన్ని రంగాలలో ధైర్యంగా ముందుకు రావాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఏ. తిరుమల అన్నారు. గురువారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమకు వచ్చిన సమస్యలకు కృంగిపోకుండా ధైర్యంతో వాటిని ఎదుర్కోవాలని అన్నారు. మహిళల కోసం పనిచేసే సఖి - 181 సెంటర్ యొక్క సేవలు, తప్పనిసరి వివాహ నమోదు చట్టం, జెండర్ ఈక్వాలిటీ, అంగన్ వాడి సెంటర్, ఇల్లు చేస్తున్న సేవలను గుర్తించాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత పై మహిళలు బిజినెస్ చేయాలనే ఆలోచన కలిగి ఉండి ఆర్థిక స్థోమత లేక వెనకంజ వేసే మహిళలకు 'వి హబ్' ద్వారా కావాల్సిన సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ శైలజ, ఫైనాన్షియల్ లిటరసీ కె. రోహిణి, అంగన్ వాడి టీచర్, వివో సభ్యులు రమ, కె. శిరీష, తిరుమల, మహిళ సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని రిమాండ్ కు పంపినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.... హుజురాబాద్ ప్రాంతంలో కొంత మంది గంజాయి విక్రయిస్తున్న సమాచారం మేరకు బుధవారం రాత్రి హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీలు చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు హుజురాబాద్ నుండి జమ్మికుంటకు వెళ్తూ పోలీసు వారిని చూసి భయపడుతూ పారిపోవుటకు ప్రయత్నించగా అనుమానంతో పోలీసు వారు వారిని పట్టుకొని విచారించారని తెలిపారు. కాగా వారు గత కొద్ది రోజులుగా గంజాయిని పట్టణంలోని కూలీలకు, చదువుకునే విద్యార్థులకు అమ్ముతున్నారని తెలిపారు. గంజాయిని విక్రయిస్తున్న సైదాపూర్ మండలం రాములపల్లి గ్రామానికి చెందిన అజయ్, జమ్మికుంటకు చెందిన గండికోట గని లతో పాటు మైనర్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా వీరికి గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అరకు నుండి తీసుకొని వచ్చి సరఫరా చేస్తున్న హుజురాబాద్ పట్టణానికి చెందిన దండుగుల వెంకటేష్, పరశురాములు ల కోసం గాలింపు చేయగా వారు పరారీలో ఉన్నారని తెలిపారు. కాగా వారి వద్ద నుండి 560 గ్రాముల ఎండు గంజాయిని, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్ ప్రాంతంలో ఎవరైనా గంజాయిని కొనుగోలు చేసిన, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

# జిల్లా అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చిన కార్మిక సంఘాల నాయకులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు ప్రజా వ్యతిరేక కార్పొరేట్ ,మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు,ఉద్యోగ సంఘాలు,రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు , ఉద్యోగులు,స్కీం వర్కర్లు పాల్గొంటారని తెలియజేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్,జిల్లా విద్యా అధికారికి , వైద్య ఆరోగ్యశాఖ అధికారికి,సంక్షేమ శాఖ అధికారికి,, పంచాయతీ అధికారికి,లేబర్ అధికారిలకు సమ్మె నోటీసును అందజేశారు.ఈ సందర్భంగా



సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి జిందం ప్రసాద్, ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు గాజుల సాగర్ లు మాట్లాడుతూ కేంద్రలో ని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో దేశంలో అసమానతలు పెరిగిపోయాయని ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని అన్నారు.బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్,మతతత్వ, నిరంకుశ పాలనని ఎండ గట్టడంలో భాగంగానే ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మె – గ్రామీణ బంద్ చేపట్టడం జరుగుతుందని ఇట్టి సమ్మెలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సంఘటిత,అసంఘటిత రంగాలలో ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులు , ఉద్యోగులు,రైతులు,వ్యవసాయ కూలీలు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు అజ్జ వేణు,మీసం లక్ష్మణ్,ఎలిగేటి రాజశేఖర్,గురజాల శ్రీధర్,నక్క కనకయ్య,ఆల్లె బాలరాజు తదితరులు పాల్గొన్నారు.





## కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

**సూర్య వేములవాడ**



వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థుల ఉత్తీర్ణశాతం పెంచడానికి కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా దాతల సాయంతో భోజనం అందిస్తున్నారు. దాతల సహకారంతో 24 రోజులు అన్నదానం జరుగుతుందని మధ్యాహ్న భోజన నిర్వాహకులు తాటికొండ పవన్ ఎర్ర శ్రీనివాస్ కొత్త అనిల్ పేర్కొన్నారు. అందులో భాగంగా గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగర%శీ% వెంకట స్వామి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోప్రముఖ వ్యాపారి నగుబోతు రవీందర్ నాయకులు కూరగాయల కొమరయ్య కనికరపు రాకేష్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరుపై హర్షం

**సూర్య సిరిసిల్ల టౌన్**



బీఆర్ఎస్ నాయకులు దర్నాలు చేస్తేనే అసలు విషయాలు బయటకోస్తాయని సిరిసిల్లా పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేల్ముల స్వరూప అన్నారు.సిరిసిల్లా పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సిరిసిల్ల,వేములవాడ అభివృద్ధి పనులకు సి.ఎం రేవంత్ రెడ్డి 40 కోట్ల నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తున్నామన్నారు. సిరిసిల్లకు 10 కోట్లు, వేములవాడకు 10కోట్లు, రాజన్న ఆలయ అభివృద్ధికి 20 కోట్లు కేటాయించారన్నారు.ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలుపుకుంటుండగా, మాజీ సిఎం కేసిఆర్ వేములవాడ గుడి అభివృద్ధికి 100 కోట్ల నిధులు మంజూరు చేస్తానని ఇచ్చిన మాటకు ఎగనామం పెట్టారని ఏద్దేవా చేశారు.మున్సిపల్ శాఖ మంత్రి గా కేటిఆర్ ఉన్నప్పుడు సిరిసిల్ల అభివృద్ధి ఎంత చెందిందో అంటే అవినీతి జరిగిందని అన్నారు.మున్సిపల్ కార్యాలయం విద్యుత్ బకాయిలు 1 కోటి 60 లక్షల ఎలా ఉందని ప్రశ్నించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.ఈ నిధుల కేటాయింపులో సహకరించిన మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత,మాజీ కౌన్సిలర్ మడుపు శ్రీదేవి,ఆడేపు చంద్రకళ, పట్టణ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి, ఉపాధ్యక్షురాలు సరిత, రోజా,స్వప్న,లతా,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో అన్నదానం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో గురువారం రోజున సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం సాయిబాబా ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు.గురు దేవదాస్ స్వామి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం ప్రతి గురువారం భక్తులు సహకారంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సాయిబాబా ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఆయన చల్లని దీవెనలు ఉంటాయని తెలిపారు. అభిషేకాలు పూజలు, కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, అనంతరం బాబా ఆశీర్వాదం తీసుకొని అన్న ప్రసాదాలు స్వీకరించరు.



## కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బోయినపల్లి**

బోయిన పల్లి కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం రోజు నిర్వహించరు. కురుమ సంఘం అధ్యక్షులు గుంటి. తిరుపతి , ఉపాధ్యక్షులుగా కోరె. కొమురయ్య , కార్తదర్శి గుంటి. లక్ష్మన్, కర్రి మల్లయ్య, సంయుక్త కారదర్శి సంబ కొమురయ్య, కోశాధికారి బండారి.రాజ మల్లు కార్యవర్గ సభ్యులు గుంటి ఎల్లయ్య,గుంటి కొమురయ్య, గుంటి గంగయ్య, గుంటి మల్లయ్య సంబ కొమురయ్య, గుంటి నరసయ్య, నాగము మల్లేశం,సంబ కొమురయ్య లను ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన కురుమ సంఘ సభ్యులు.

## కేడీసీసీ బ్యాంకు సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో గురువారం రోజున మహిళల విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి హాజరైన సింగిల్ విండో చైర్మన్ అలాగే కేడీసీసీ చందుర్తి బ్యాంకు మేనేజర్ అజయ్ కుమారులు మాట్లాడుతూ మహిళలు తమ లింకేజీ రుణాలను కేడీసీసీ బ్యాంకు శాఖ ద్వారా తీసుకొని బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు మండలంలోని అన్ని మహిళా సంఘాలకు తమ సేవల వినియోగాన్ని విస్తృత పరచాలని ఐకెపి సి ఏ వివో లను ఈ సందర్భంగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీఎం రజిత మహిళా సంఘాల నాయకురాలులు సి ఏ లు వివో లు బ్యాంకు సిబ్బంది ఐకెపి సిబ్బంది సింగిల్ విండో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మల్కాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

**సూర్య బోయినపల్లి**



మల్కాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి గురువారంతో ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి అయినందున సర్పంచ్ గొట్టే జ్యోతి పోశయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఉపసర్పంచ్ కాసారపు గణేష్ గౌడ్ ను పాలకవర్గాన్ని ఘన సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో సహకరించిన గ్రామ ప్రజలకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**- పట్టణ సీఐ కరుణాకర్**

**సూర్య వేములవాడ టౌన్**

పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ కూడలి వద్ద రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా గురువారం మోటారు వాహనాల నిబంధనలను వాహనదారులకు తెలియజేయడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ ట్రాఫిక్ ఎస్సై దిలీప్ కుమార్, తన సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల నుండి తప్పించుకోవచ్చుని, వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని, హెల్మెట్ ధరించిన వారికి పట్టణ సీఐ కరుణాకర్ చేతుల మీదుగా పూలను ఇచ్చి వారికి హెల్మెట్ గురించి అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా సిఐ కరుణాకర్ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు రహదారి నియమాలను పాటించాలని సూచించారు. మోటార్ వాహన నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు

**సూర్య రుద్రంగి**



సర్పంచ్ పదివీకాలం ముగియడం తో రుద్రంగి మండలం బడి తండా గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఎంపీటీసీ గుగులోత్ గంగిబాయి, అధికారులు, నాయకులు గురువారం వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ గుగులోత్ మాలి బాయి, ఉప సర్పంచ్ మాలోత్ కోటి బాయి, వార్డు సభ్యులను శాలవతో సత్కరించి గ్రామాభివృద్ధికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు బానోత్ అమృత బయి, బానోత్ సుబ్బా బయి, గుగులోత్ పరంగిలాల్, గుగులోత్ రాజి బయి, అంగోత్ అమ్మి బయి, గుగులోత్ మోహన్, బానోత్ వాలి బయి, నాయకులు గుగులోత్ రమణయ్య, గుగులోత్ రాజు, గుగులోత్ గజన్ లాల్, మాలోత్ రాందాస్, గుగులోత్ భూపతిలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో గురువారం రోజు శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సేవ సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా ఎన్నికైన మినుకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎర్ర రవి ,ప్రధాన కార్యదర్శి భీమ తిరుపతి, కార్యదర్శిగా చేపూరీ వెంకటేష్, క్యాషియర్ గా సింగర్ మధు , కార్యవర్గ ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రగతి పథంలో నడిపించే బడ్జెట్

**- బిజెపి సీనియర్ నాయకులు పి సుగుణాకర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గత బడ్జెట్లో యోజన అనుసారంగా మౌలిక వసతుల కల్పన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అభివృద్ధి లక్ష్యంగా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందనీ బిజెపి సీనియర్ నాయకులు పి సుగుణాకర్ రావు అన్నారు. పేదల, రైతు సంక్షేమము మౌలిక వసతులైన రోడ్డు, రైల్వే, ఇతర గ్రామీణ మౌలిక అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చిన బడ్జెట్. సోలార్ ఎనర్జీని సబ్సిడీల ద్వారా ప్రోత్సహించి ప్రతి కుటుంబానికి కరెంట్ బిల్లుల నుండి ఉపశమనం కల్పించే బడ్జెట్. సంక్షేమం, అభివృద్ధి రెండింటిని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన బడ్జెట్. దేశాభివృద్ధి ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతను ఇచ్చిన బడ్జెట్ అభినందనీయం అని అన్నారు.

# ఎఆర్ డిబి కార్యాలయాలకు కంప్యూటరీకరణ పథకాన్ని ప్రారంభించిన

## కేంద్ర హెూం, సహకార శాఖ మంత్రి అమిత్ షా...

**- సహకార సంఘాల ద్వారా కోట్లాదిమందిని స్వయం ఉపాధితో అనుసంధానం - ఎన్‌సిసిటి భారత ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా ప్రకటన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర హెూం మంత్రి, సహకార శాఖ మంత్రి అమిత్ షా న్యూఢిల్లీలో రాష్ట్రాల సహకార సంఘాల రిజిస్ట్రార్ (ఆర్ సిఎస్ లు), వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకుల (ఎఆర్ డిబి) కార్యాలయా లకు కంప్యూటరీకరణ పథకాన్ని ప్రారంభించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకార సంఘాల ద్వారా కోట్లాది మందిని స్వయం ఉపాధితో అనుసంధానం చేయడానికి ఒక పటిష్ఠమైన వ్యవస్థను సృష్టించారు. డిజిటల్ ఇండియా,సహకారం ద్వారా సంపన్న గ్రామాలకు మోదీ ప్రభుత్వం పునాది వేసింది. పీఏసీఎస్ ల నుంచి మొదలుకొని మొత్తం సహకార వ్యవస్థను మోదీ ప్రభుత్వం ఆధునీకరించింది. డిజిటలైజేషన్ సహాయంతో సహకార మంత్రిత్వ శాఖ ప్రతి గ్రామానికి చేరుకుంటుంది. ఇప్పుడు మొత్తం సహకార రంగం డిజిటల్ ప్రపంచంలోకి ప్రవేశించడం ద్వారా తన విస్తరణకు సిద్ధమైంది. ఆధునిక వ్యవసాయం కోసం రైతులకు మధ్య, దీర్ఘకాలిక రుణాలు అందించేందుకు ఏఆర్ డీబీలు,పీఏసీఎస్ లు కలిసి పనిచేస్తున్నాయి. కేంద్ర హెూం మంత్రి, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా న్యూఢిల్లీలో రాష్ట్రాల సహకార సంఘాల రిజిస్ట్రార్ (ఆర్ సిఎస్ లు), వ్యవసాయ, గ్రామీణాభి వృద్ధి బ్యాంకుల (ఎఆర్ డిబి) కార్యాల యాలకు కంప్యూటరీకరణ పథకాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి బి. ఎల్. వర్మ సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ రోజు మనం "సహకార్ సే సమృద్ధి" విజన్ ను సాకారం చేసే దిశలో మరో ముందడుగు వేస్తున్నామని అమిత్ షా తన ప్రసంగంలో పేర్కొన్నారు. స్వతంత్ర సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం ద్వారా సహకార సంఘాలతో సంబంధం ఉన్న ప్రజల చిరకాల కోరికను ప్రధాని మోడీ నెరవేర్చారని ఆయన అన్నారు. మోదీ ప్రభుత్వం పదేళ్లు పూర్తి చేసుకోబోతోందని, ఈ పదేళ్లలో దేశంలోని గ్రామాలు, పేదలు, రైతుల కోసం మోదీ రెండు ముఖ్యమైన పనులు చేశారన్నారు. మోదీ నాయకత్వంలో భారత ప్రభుత్వం దేశంలోని కోట్లాది మంది పేదల జీవన ప్రమాణాలను పెంచిందని, దీని వల్ల 23 కోట్ల మంది దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నారన్నారు.



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకార సంఘాల ద్వారా కోట్లాది మంది ప్రజలను స్వయం ఉపాధితో అనుసంధానం చేయడానికి పటిష్ఠమైన వ్యవస్థను సృష్టించారని ఆయన అన్నారు. విశాల దృక్పథంతో చేపట్టిన ఈ పనుల ద్వారా మోదీ ప్రభుత్వం బలమైన గ్రామీణాభి వృద్ధికి పునాది వేసిందన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న రెండు దశలు - డిజిటల్ ఇండియా, సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు- దేశంలోని సంపన్న గ్రామాలకు పునాది అని రుజువు చేస్తాయని, అభివృద్ధి చెందిన భారతదేశం అనే ఆలోచనను అట్టడుగు స్థాయికి తీసుకెళతాయని ఆయన అన్నారు. ఈ రెండు పథకాలకు సుమారు రూ. 225 కోట్లు ఖర్చవుతుందని, ఇందులో రూ. 120 కోట్లు ఏఆర్ డీబీలకు, రూ. 95 కోట్లు ఆర్ సీఎస్ లకు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని, మధ్య, దీర్ఘకాలిక రుణాలు కోరే రైతులకు నేటి నుంచి ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. సహకార సంఘాల్లో డిజిటల్ ఎకోసిస్టమ్ ను పెంపొందించడానికి గత రెండేళ్లలో మోదీ ప్రభుత్వం దూరదృష్టితో దశలవారీగా పనిచేసిందన్నారు. సహకార మంత్రిత్వ శాఖ ఏర్పడిన వెంటనే మొదట 65000 పీఏసీఎస్ లు, సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్స్, ఆ తర్వాత పీఏసీఎస్ లతో పాటు అన్ని జిల్లా, రాష్ట్ర సహకార బ్యాంకులను కంప్యూటరీకరణ చేశామన్నారు. దీని తరువాత, జాతీయ సహకార డేటాబేస్ రూపొం దించబడింది మరియు ఇప్పుడు ఎఆర్డిబిలు మరియు ఆర్సిఎస్ల కంప్యూటరీకరణతో, మొత్తం సహకార రంగం నేడు డిజిటల్ ప్రపంచంలోకి ప్రవేశిస్తోంది. 65వేల పీఏసీఎస్ ల కంప్యూటరీ కరణకు ఆధునిక, ప్రజాహిత సాఫ్ట్ వేర్ ను నాబార్డు రూపొందించిందని, ఇకపై అన్ని పీఏసీఎస్‌లను ఐటీతో అనుసంధానం చేస్తామన్నారు. అదేవిధంగా సెంట్రల్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కంప్యూటరీకరించే పనులు కూడా పూర్తయ్యాయని, తద్వారా ఈ కార్యాలయంలోని పనులన్నీ ఒకే సాఫ్ట్ వేర్ తో చేసుకోవచ్చన్నారు. జాతీయ సహకార డేటాబేస్ ద్వారా రాష్ట్ర, తహసీల్, జిల్లా, గ్రామ స్థాయిలోని సహకార సంఘాల గురించి ఖచ్చితమైన సమాచారం తెలిసిపోతుందని, తద్వారా సహకార రంగం అభివృద్ధికి ఒక ఫ్రేమ్వర్కు రూపొందించవచ్చని శ్రీ షా చెప్పారు. దేశంలోని 1851ఏఆర్ డిబీల శాఖలను కంప్యూటరీకరించడం వల్ల వాటితో సంబంధం ఉన్న కోటి 20లక్షల మంది రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకుల కంప్యూట రీకరణ ప్రాజెక్టు 13రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న 1851ఏఆర్డీబీ యూనిట్లను కంప్యూటరీకరించి, కామన్ నేషనల్ సాఫ్ట్వేర్ ద్వారా నాబార్డుతో అనుసంధానం చేయడం, కామన్ అకౌంటింగ్ సిస్టమ్ (సిఎఎస్), మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎంఐఎస్) ద్వారా వ్యాపార ప్రక్రియలను ప్రామాణికం చేయడం ద్వారా ఎఆర్డిబి యొక్క కార్యకలాపాలు, సామర్థ్యం, జవాబుదారీతనం మరియు పారదర్శకతను పెంచడానికి సహకార మంత్రిత్వ శాఖ యొక్క ఈ చొరవ పనిచేస్తుంది. అంతేకాక, లావాదేవీ ఖర్చులను తగ్గించడం, రైతులకు రుణ పంపిణీని సులభతరంఅవుతుందన్నారు.

## ఐజి తరుణ్ జోషికి రామగుండం కమిషనర్‌గా అదనపు బాధ్యతలు

**సూర్య-గోదావరిఖని:**



మల్టీ జోన్-1 ఐజి డాక్టర్ తరుణ్ జోషికి రామగుండం పోలీస్ కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ గురువారం డీజీపీ రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం సీపీగా ఉన్న రెమా రాజేశ్వరిని జనవరి 3వ తేదీన బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడినప్పటికీ, పలు రాజకీయ కారణాల నేపథ్యంలో ఆ సమయంలో జరిగిన ఐపీఎస్ ల బదిలీలు ఆగిపోయాయి. ఉన్నట్టుండి రెమా రాజేశ్వరి ని అత్యవసరంగా రిలీవ్ అయి తరుణ్ జోషికి బాధ్యతలు అప్పగించాలని డీజీపీ ఉత్తర్వులు జారీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అదే ఉత్తర్వుల్లో ఉమెన్ సేఫ్టీ డిఐజిగా బాధ్యతలు స్వీకరించాలని ఆమెను ఆదేశించారు. ఇదిలా ఉండగా ఐజి డాక్టర్ తరుణ్ జోషి 2004 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి, వైద్యుడు, పర్వతారోహకుడు. ఆయన 2007లో గోదావరిఖని సబ్ డివిజన్ పోలీసు అధికారి (ఏఎస్పీ) గా రెండేళ్ల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించడంతో పాటు, అదిలాబాద్ జిల్లా ఎస్పీగా కూడా పనిచేసిన అనుభవం ఉంది. రామగుండం కమిషనరేట్ పై పూర్తి పట్టు ఉన్న ఐజి తరుణ్ జోషి, ఏటువంటి రాజకీయ ప్రలోభాలకు తలొగ్గకుండా చట్ట పరిధిలో తన పని తాను చేసుకోపోయే ముక్కుసూటి అధికారి.

## తల్లిదండ్రుల మరణంతో అనాధలుగా మారిన చిన్నారులు

**- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు**

**సూర్య రామడుగు/ కరీంనగర్ ప్రతినిధి**



రామడుగు మండలం వెంకట్రావ్ పల్లి గ్రామానికి చెందిన దైవాల పర్శరాములు అనారోగ్యంతో మృతి చెందారు. 2015 లో 8సంవత్సరాల క్రితం భార్య మరణించగా ఇద్దరు కూతుర్లకు అన్నీ తానై కూలీ నాలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కానీ కాలం కాటు వేసి ఉన్న తండ్రిని సైతం తనలో కలుపుకోవడం తో ఇద్దరు చిన్నారుల జీవితం అగమ్యగోచరంగా మారిపోయింది. నిలువ నీడ లేని పరిస్థితిలో ఆపన్న హస్తం కోసం పిల్లలు ఎదురు చూస్తున్నారు. పెద్దమనసుతో దాతలు పిల్లలను ఆదుకోవడానికి మీ వంతు సహాయం చేస్తారని ఆశిస్తున్నాం. సహృదయంతో చిన్నారుల భవిష్యత్తుకు దారి చూపడానికి సహాయం చేయదలుచుకున్నవారు. ఈ నెంబర్ కు 9493973490 gpay phone pay చేయగలరని కోరుకుంటున్నాం.

# సర్పంచుల ఆవేదన , గోడు వినలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




సర్పంచుల ఆవేదన, గోడును రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వినలేని స్థితిలో ఉందని, సర్పంచుల పదవీకాలం ముగియడంతో సమస్యలను పరిష్కరించకుండా , తిరిగి గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారులను నియమించి ప్రభుత్వం చేతులు దులుపుకుందని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల జీవితాలతో చెలగాటమాడిందన్నారు. గత ప్రభుత్వం సర్పంచులతో వివిధ రకాల పనులు చేయించుకొని , బిల్లులు చెల్లించకుండా నోట్లో మట్టి కొట్టిందన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచుల బిల్లుల సమస్యను పరిష్కరించకుండా తమకు పట్టదు అన్నట్టుగా వ్యవహరించి, సర్పంచుల పదవీకాలం పూర్తి కాగానే ప్రత్యేక అధికారుల ను నియమించి వాళ్లసమస్యను గాలికి వదిలేసిందన్నారు. బిల్లులు చెల్లించండి సర్పంచులుగా మమ్ములను కొనసాగించండని వారంతా గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టనట్టుగా వ్యవహరించి , ప్రత్యేక అధికారులతో గ్రామపంచాయతీ పాలనను కొనసాగించడం భావ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సర్పంచుల సమస్యను పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించి సర్పంచులు అందర్నీ ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# స్మార్ట్ సిటీపై రవీందర్ సింగ్ చేసిన ఆరోపణలన్నీ అర్థ రహితం.. అవాస్తవం..

**- బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ... ఆ పార్టీకి ఓటు వేస్తే వృధా అనే భావనలో ప్రజలు...**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ స్మార్ట్ సిటీపై రవీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితం, అవాస్తవమని, బిఆర్ఎస్ నేతలు ఎంపీ బండి సంజయ్ కుమార్ పై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని, ఆ పార్టీ నేతలు బండి సంజయ్ కుమార్ పైఎన్ని ఆరోపణలు చేసినా, అవాస్తవాల్ని ప్రచారం చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ భారీ మెజారి టీతో గెలవబోతు న్నారని, బిఆర్ఎస్కు డిపాజిట్ కూడా గల్లంతే పరిస్థితి ఉందని కెసిఆర్ చేయిం చిన స్వంత సర్వే లోనే విషయం తెలిసిందని, బిఆర్ఎస్కు ఓటు వేస్తే వృధా అనే భావనలో ప్రజలు ఉన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మేయర్ గుగ్గిల రమేష్ అన్నారు. గురు వారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు రవీందర్ సింగ్ స్మార్ట్ సిటీ అడ్వైజరి బోర్డులో ఎవరు ఉంటారో తెలుసుకొని మాట్లాడితే మంచిదన్నారు. అడ్వకేట్ గా, మాజీ మేయర్ గా రవీందర్ సింగ్ కనీస విషయ పరిజ్ఞానం లేకుండా పోయి తప్పి మాట్లాడుతు న్నారని ఆయన విమర్శించారు. బండి సంజయ్ కుమార్ అడ్వైజరి బోర్డులో కేవలం సభ్యుడు మాత్రమేనని, ఎ లాంటి అధికారం ఉండని పదవి అదని, ఈ విషయంలో బండి సంజయ్ కుమార్‌పై అవాస్తవాలు మాట్లాడ డానికి రవీందర్ సింగ్‌కు సిగ్గుండా లన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ విషయ ంలో సవా లక్ష దొంగహామీలు ఇచ్చార న్నారు. ముఖ్యంగా కెసిఆర్ కరీంనగర్ మార్కెట్ కోసం 33 కోట్లు కేటాయించారని రవీందర్ సింగ్ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని ఆయనకు దమ్ముంటే ఆ నిధుల వివరాలు వెల్లడిం చాలని ఆయన డిమాండ్ చేశారు. కరీంనగర్ మార్కెట్ను 300 కోట్లకు బండి సంజయ్ కుమార్ అమ్మే కుట్ర చేస్తున్నారని రవీందర్ సింగ్ మతిభ్రమించి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నా రన్నారు. రవీందర్ సింగ్ ఓ రాజకీయ నిరుద్యోగి, ఉన్న కార్పొరేషన్ పదవి పోయింది, ఇక్కడి వాళ్ల పార్టీ ఎమ్మెల్యే పట్టించుకోడు, కార్యకర్తలు పట్టించు కోరు, పొద్దు పోక ఏది పడితే అది మాట్లాడడం నేర్చుకొని, బండి సంజయ్ పై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రవీందర్ సింగ్ అవినీతి పరుడు, అక్రమార్కుడు, చెత్త ఊడ్చే సానిటేషన్ సిబ్బంది దగ్గర కూడ కమిషన్లు తీసుకొనే నీచ గుణ వ్యక్తిత్వం చిల్లర వ్యవహా రాలు ఆయన సొంతమ న్నారు. దేశం కోసం ధర్మం కోసం పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ, పార్లమెంటు సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బండి సంజయ్ కుమార్ పై అనవసర విమర్శలు, అసత్య ప్రచారాలు చేస్తే ఆకాశం మీద ఉమ్ము వేసినట్టేననే విషయం రవీందర్ సింగ్ గుర్తుంచుకొని ఇకపై మాట్లాడితే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్ల మెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారి రాజేంద్రప్రసాద్ ,జానపద స్వామి ,కార్పొరేటర్లు దురిశెట్టి అనూప్, బండ రమణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ధూబాల శ్రీనివాస్, సౌత్ జోన్ ప్రెసిడెంట్ పురం హరి, ఎడమ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# తపాలా భీమా ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - ఏసిపి జీవన్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



ప్రజల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తపాలా భీమా పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయంలో తపాలా భీమా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా భీమా ప్రజలందరికీ అందుబాటులో ఉండేలాగా ప్రభుత్వం రూపొందించినది అన్నారు. ప్రజల కోసం తపాలా శాఖ చేస్తున్న సేవలను ప్రజలు గుర్తించుకోవాలని, అంతేకాకుండా తపాలా భీమా కూడా తక్కువ ఖర్చుతో ప్రజలకు తపాలా శాఖ అందిస్తుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెద్దపల్లి పోస్టల్ డివిజన్ సూపరిండెంట్ పసునూరి ప్రభాకర్ మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా ప్రవేశపెట్టిన పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపాల జీవిత భీమా తీసుకొని మరణించిన కల్వ రేణుక తల్లి కనకమ్మ, పిట్టల రమేష్ భార్య పిట్టల సంగీత లకు గ్రామీణ తపాలా జీవిత భీమా పాలసీ చెక్కులను, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన కింద పంజాల అశోక్ భార్య పంజాల స్వరూప, ముంజ రజిత భర్త రవి, తాళ్లపల్లి బిక్షపతి భార్య కవిత లకు క్లైమ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఐపిబిపి సీనియర్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్, డివిజన్ అసిస్టెంట్ సూపరిండెంట్ ఏ. సునీల్, సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరిండెంట్ ఏ. మోహన్, పోస్ట్ మాస్టర్ యు. మహేందర్, పత్తి అమర్నాథ రెడ్డి, వేణు, సందీప్, అనిల్, ఓదెలు, సిబ్బంది పాల్గొన్నారు.



## సర్పంచ్ కి ఘన సత్కారం

### - పాలకవర్గానికి వీడ్కోలు పలికిన గ్రామ ప్రజలు

**సూర్య, వీణవంక**


నేటితో సర్పంచుల పదవీకాలం ముగిసి ప్రత్యేక పాలనాధికారుల చేతుల్లోకి గ్రామాల పాలన వెళ్తున్నందున రెడ్డిపల్లి గ్రామ పంచాయతి కార్యాలయంలో పంచాయతి సిబ్బంది, నాయకులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు, యువకులు కలిసి సర్పంచ్ పోతుల నర్సయ్యకి వీడ్కోలు అభినందన సభ ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గా (2019 - 2024)ఐదు సంవత్సరాల పాటు రెడ్డిపల్లి, అచ్చంపల్లి, కొత్తపల్లి లను అన్ని రకాలుగా అభివృద్ధిలో పరుగులు పెట్టించి జిల్లాలోనే గ్రామాన్ని ఆదర్శంగా నిలిపి, ప్రజల సంక్షేమానికి పాటుపడిన వైనాన్ని గుర్తుచేస్తూ, సర్పంచ్ తో తమకున్న అనుబంధాన్ని నెమరువేసుకుంటూ ఘనంగా శాలువాలు కప్పి, పూల మాలలు వేస్తూ, పుష్పగుచ్చాలు అందిస్తూ, పలు రకాల జ్ఞాపికలతో అత్యంత వైభవంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇంత ప్రేమాభిమానాలకు పులకించిపోయిన సర్పంచ్ ఆనందభాష్పాలతో ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.



## మహిళలకు ఉచిత క్యాన్సర్ అవగాహన, నిర్ధారణ పరీక్షల వైద్య శిబిరం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 4,5,6,7 తేదీల్లో మహిళలకు ఉచిత క్యాన్సర్ అవగాహన, నిర్ధారణ పరీక్షల వైద్య శిబిరం కార్యమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ మేయర్ సునీల్ రావు,బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ బోయినపల్లి మాధవి, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపహరిశంకర్ అన్నారు.గురువారం కరీంనగర్ ప్రతిమ హెూటల్ లో నిర్వహించిన సమావేశంలో కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ మహిళ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ మహిళ నాయకురాళ్లకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు వైద్య శిబిరం కరీంనగర్ గాంధీ రోడ్ లోని టీటీడీ కళ్యాణ మండపంలో ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, చల్మేడ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వారి సహకారంతో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వకాహించడం జరుగుతుందన్నారు.క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించడం ద్వారా ప్రాణాలకు ఎలాంటి అపాయం కలగకుండా వైద్యం అందించే వీలుంటుందని పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో రేడియాలజి విభాగం, కల్పోస్కోపి, పాప్ స్మియర్, మామోగ్రఫీ, రొమ్ము క్యాన్సర్ పరీక్ష, గైనిక్ క్యాన్సర్ పరీక్ష, ఎక్స్-రే వంటి వైద్య పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు.



## స్టాఫ్ నర్స్ పోస్టులకు ఎంపికైన రాయికల్ మండల వాసులు.

**సూర్య, రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత తీర్చడానికి స్టాఫ్ నర్స్ ల ఎంపిక చేయపట్టగా,రాయికల్ మండలానికి చెందిన పలువురు అభ్యర్థులు ఎంపిక పత్రాలు అందుకున్నారు. రాయికర్ పట్టణా నికి చెందిన మరిపల్లి అపర్ణ,ఆసరి గంగజల,వీరబత్తిని సంగీత,చెంగలి జ్యోతి, ముటపల్లి గ్రామానికి చెందిన అరుగుల ఉమా ఎంపికై నియామక పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో సోమిరెడ్డి మోహన్ రెడ్డి మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్ రెడ్డి తదితర నాయకులు ఉన్నారు.



## కమాన్పూర్, రామగిరి మండలాల్లో ప్రత్యేక అధికారులు నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామ సర్పంచుల పదవీకాలం ఐదు సంవత్సరాలు పూర్తి కావడంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను గురువారం నియమించింది. ఇందులో భాగంగా కమాన్పూర్ మండలంలోని 9 గ్రామ పంచాయతీలకు, రామగిరి మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు వివరాలు ఇలా ఉన్నాయి. కమాన్పూర్ మండలం లో గొల్లపల్లి కి ఏం.సురేష్( పంచాయతీ రాజ్ సూపరిండెంట్), గుండారం కు మోహన్ రెడ్డి(తహసీల్దార్), జూలపల్లి కి పి.విజయ్ కుమార్(ఎంపిడివో), కమాన్పూర్ కి ప్రేమ్ కుమార్(డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్), నాగారం కు బి.ప్రమోద్ కుమార్( వ్యవసాయాధికారి), పెంచికల్ పేట కు కే.మహేందర్( వెటర్నిటీ అసిస్టెంట్ సర్జన్), పేరపల్లి కి కోటేశ్వర్ రావు( డిప్యూటీ తహసీల్దార్), రొంపికుంట కు టి.శేషయ్య సూరి(ఎంపివో), సిద్దిపల్లి కి సంతోష్( మండల ప్లానింగ్ స్టాటిస్టికల్ ఆఫీసర్), రామగిరి మండలంలో ఆదివారం పేట కు పి.రాజబాబు(గిర్ధవార్), బేగంపేటకు బోర్కర్ రామచంద్రరావు( తహసీల్దార్), బుధవారం పేటకు వి.నవీన్(ఏఈఓ), చందనాపూర్ కు ఉమేష్(సూపరిండెంట్), జల్లారం కు మౌనిక (ఏఈఓ) కలవచర్ల గ్రామంకు బి.మోహన్ నాయక్ (ఏవో),లద్నాపూర్ కు శృతి (ఆర్డబ్ల్యూఎస్ ఏఈ), నాగేపల్లి కి దుర్గాప్రసాద్ (వెటర్ని డాక్టర్), పన్నూర్ శర్మ(ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్-పెద్దపల్లి), రాజాపూర్ కి సమత (ఏఎస్ఓ), రత్నాపూర్ కు కాటం భాస్కర్ (ఎంపీఓ), సుందిళ్ల కు రాములు(ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-పెద్దపల్లి), వెంకట్రావుపల్లె ఏ.రాకేష్ (డిప్యూటీ తహసీల్దార్), పెద్దంపేట కు బి.రజిత (ఐసిడిఎస్ సూపర్వైజర్), నవాబు పేట కు జే.రమేష్ (ఎంపిడివో), ముస్త్యాల కు పి.శారద (ఐసిడిఎస్ సూపర్వైజర్), లొంక కేసారం కు ఏ.అరవింద్ (అగ్రికల్చర్ ఏఈఓ) లను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నిర్ణయించింది. మండలాల్లోని గ్రామ పంచాయతీలలో వీరు ప్రత్యేక అధికారుల గా పరిపాలన కొనసాగించనున్నారు.



## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అభినందనీయం.

**సూర్య, రాయికల్**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అభినందనీయం అని ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్ అన్నారు.రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ పదవి కాలం ముగుస్తున్న సందర్భంగా సర్పంచ్ లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.2019-24 కాలంలో విజయవంతం గా భాద్యతలు నిర్వర్తించిన సర్పంచ్ లను పలువురు అభినందించారు.శాలువా తో సత్కారం చేసి మెమెంటో అందజేశారు.ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలకు అధిక నిధులు కేటాయించడంతో,గ్రామాల అభివృద్ధి సాధ్యపడిందని,కానీ చేసిన పనులకు బిల్లులు రావడంలో జాప్యం జరిగినప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోయే పనులు సర్పంచులుగా చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీ మతి సంధ్యా రాణి, జడ్పిటిసి జాదవ్ అశ్విన్, ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్,తహశీల్దార్ ఖయ్యూం, ఎంపీఓ సుష్మ, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ లు కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## చెప్యాల గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను ఘనంగ సన్మానించిన గ్రామ ప్రజలు

**సూర్య కొడిమ్యాల**

కొడి మ్యాల మండలం చెప్యాల గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో గురువారం రోజు గ్రామపంచాయతీ ఆవరణలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ మల్లారెడ్డి ,గ్రామ రెడ్డి సంఘం ,విశ్వబ్రాహ్మణ సంఘం ,చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎల్లయ్య, పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్య లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఊట్కూరి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ అక్కపెల్లి రాజేశం, రెడ్డి సంఘం అధ్యక్షులు గుజ్జుల సునీల్ రెడ్డి, దాసరి మల్లారెడ్డి, దయ్యాల బీరయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు లక్ష్మణచారి, చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, గ్రామ నాయకులు విజయ్ రెడ్డి, మనోజ్ రెడ్డి ,వెంకటేష్ ,అరుణ్ ,సాయి, తిరుపతి రెడ్డి, రమేష్ రెడ్డి మధుకర్ రెడ్డి సంజీవరెడ్డి మనోజ్, ప్రసాద్ మణికంఠ, గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

**సూర్య ఎండపల్లి**

మండలంలోని ఉండేడ గ్రామ సర్పంచ్ సుధా గాని లావణ్య శ్రీనివాస్, ఐదేళ్ల పదవీకాలంముగియడంతో గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో గురువారం ఉపసర్పంచ్ తుడిచెర్ల వినోద్ ,వార్డు సభ్యులు కో అప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించివీడ్కోలుతెలిపారు. సుధ గోని లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ మమ్మల్ని ఓటేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఐదు సంవత్సరాల సమయంలో మన ఉండెడ గ్రామానికి దాదాపు కోటి రూపాయలకు పైగా అభివృద్ధి పనులు చేశాము మాకు సహకరించిన ప్రజలకు వార్డు సభ్యులకు కోఆప్షన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడిపుంజుల రమేష్, వార్డు మెంబర్ పోతు వెంకటస్వామి, పోతు సులోచన, ఆవుల లచ్చయ్య, చిలుక శ్రీకాంత్, గంధం రమేష్, గంధం సబిత ఆనంద్, పాలకుర్తి అంజలి, కో ఆప్షన్ నెంబర్ గంధం రవి, కొమ్ము లచ్చయ్య, గుండ కవిత , గ్రామపంచాయతీ సిబ్బంది చొప్పదండి రహేళ, గంధం రాజేంద్రప్రసాద్, ఆవుల శ్రీనివాస్, గంధం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాలకు మేలు చేసేలా మధ్యంతర బడ్జెట్

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాఎస్ లక్ష్యంగా పనిచేస్తుందని, ఆ దిశగానే కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ అన్ని వర్గాలకు మేలు చేసేలా మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ పై ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. 7 లక్షల వరకు నో టాక్స్ వల్ల మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట లభించింద న్నారు. ఆదాయంపై పన్ను మినహాయింపు , కార్పొరేట్ టాక్స్ ను 30 నుండి 22 శాతానికి తగ్గింపు చేయడం శుభపరిణామన్నారు. ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్ యోజన కింద ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు పథకం వర్తింప చేయడం మంచి విషయమ న్నారు. అలాగే మధ్యతరగతి ప్రజల కోసం నూతన గృహ విధానాన్ని తీసుకువచ్చారని, బస్తీలు ,అద్దె ఇళ్లలో ఉండే వారి సొంతింటి కలను నెరవేరుస్తామని , పీఎం ఆవాస్ యోజన కింద కొత్తగా రెండు కోట్ల ఇళ్లను నిర్మించి పేదలకు అందిస్తామని చేసిన ప్రకటన పేద మధ్యతరగతి ప్రజలకు సంతోషకరమైన విషయమన్నారు. సోలార్ పాలసీ ద్వారా 300 యూనిట్ల ఉచిత విద్యుత్, నానో డీఏపీ కింద ఎరువులు అందించడం ప్రజలకు, రైతులకు మేలు చేసేలా ఉన్నాయన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్లో అన్ని శాఖలకు భారీ



కేటాయింపులు చేశారని, ప్రధానంగా రక్షణ రంగం, ఉపరితల రవాణా, జాతీయ రహదారులు, రైల్వే, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజా పంపిణీ, హెూంశాఖ, గ్రామీణాభివృద్ధి, రసాయనాలు ఎరువులు, కమ్యూనికేషన్లు, వ్యవసాయ రంగం, రైతు సంక్షేమం, గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆయుష్మాన్ భారత్, పారిశ్రామిక ప్రోత్సాహాలకు, సెమీ కండక్టర్స్ డిస్ప్లే, ఎకో వ్యవస్థల తయారీకి, సోలార్ విద్యుత్ గ్రిడ్ కు, గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ల కు భారీ నిధులు కేటాయించారని, మొత్తం 47.66 లక్షల కోట్ల మధ్యంతర బడ్జెట్ తో భారత్ దేశ అభివృద్ధికి ఊతమిచ్చేలా ఉందన్నారు.



# సర్పంచ్ కు ఘన సన్మానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని పెద్దకల్వల గ్రామంలో సర్పంచ్ కారంగుల రమేష్ ఉపసర్పంచ్ అరకుటి సంతోష్ లను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గురువారం రాత్రి పూల మాలవేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ జిల్లా అధ్యక్షులు పెగడ రమేష్, గ్రామస్తులు వోడ్నాల రమేష్, దేవనంది సదయ్య ఉప్పు సతీష్ , బొబ్బిలి రాజు, తదితరులు ఉన్నారు.

### ఇచ్చిన నివేషణ స్థలాల పట్టాలకు

# భూమి కేటాయించాలని తహశీల్దార్ కు వినతి పత్రం

## - అర్హులైన పేద లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు భూమి కేటాయించాలి -జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్

**సూర్య, జమ్మికుంట రూరల్**

అర్హులైన పేద లబ్ధిదారులకు ప్రభుత్వ%శీ% ఇచ్చిన పట్టాలకు వెంటనే భూమి కేటాయించాలని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు నివేశన స్థలాలకు పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులందరికీ భూమి కేటాయించాలని జమ్మికుంట తహశీల్దార్ రజని కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ సైదాబాద్ గ్రామ పరిధిలో గల సర్వేనెంబర్ 234 లో గతంలో సైదాబాద్ గ్రామ ప్రజలకు పట్టాలు పంపిణీ చేశారని అన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల భూమి కేటాయింపు జాప్యం



కావడం జరిగిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గత మూడు నెలల క్రితం భూమి కేటాయింపు పత్రాలు ఇచ్చినప్పటి కూడా మోక్షం లేదని వారు గుర్తు చేశారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ%శీ% కొరకు వాటికి కావలసిన సామాగ్రిని కొనుగోలు చేసి రోడ్డుపైన ఉన్నాయని వారు విచారణ వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు త్వరగా చొరవ తీసుకొని లబ్ధిదారులకు భూమి కేటాయించాలని వారు తహశీల్దార్ ను కోరారు. సైదాబాద్ గ్రామ ప్రజలు చాలా సంవత్సరాల నుండి ఈ భూ కేటాయింపు విషయంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం అర్హులైన పేద ప్రజలకు ఇచ్చిన పట్టాలకు భూమి కేటాయించాలని వారు కోరారు. గత ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందని, ఈ ప్రభుత్వం కూడా పేదల పక్షాన నిలవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, సైదాబాద్ మాజీ సర్పంచ్ పుప్పాల రాజారామ్, ఉప సర్పంచ్ రాజయ్య, వార్డు సభ్యులు అరవింద్, సతీష్, మనోహర్, శాంత, లక్ష్మి, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో విద్యార్థులకు సకల సదుపాయాలు

## - ధర్మారం ఎస్సీ హాస్టల్లో డైనింగ్, రీడింగ్ రూంల ప్రారంభం

## - జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ



**సూర్య కోనరావుపేట**

వసతి గృహాల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించిందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ పేర్కొన్నారు. గురువారం కోనరావుపేట మండలం ధర్మారం ఎస్సీ బాలుర హాస్టల్లో ఎస్డీఎఫ్ నిధుల నుండి మంజూరైన రూ.25 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్, రీడింగ్ రూమ్, డార్మిటరీ రూంలను ఎంపీపీ చంద్రయ్య గౌడ్,సర్పంచ్ గున్నాల అరుణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేద విద్యార్థుల కోసం వసతి గృహాలలో అన్ని సౌకర్యాలను కల్పించారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పరిపాలన చేసిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను చేసిందన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, పాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, సాంఘిక సంక్షేమ సహాయ అధికారి విజయలక్ష్మీ, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్,తీగల వెంకటి,నాయకులు నాగుల రాజు, గున్నాల లక్ష్మణ్,మాజీ ఎంపిటిసి బొడ్డు చంద్రయ్య, కొమ్ము ఎల్లయ్య,గంగుల ప్రశాంత్,పోట్లపల్లి గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని రిమాండ్ కు పంపినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.... హుజురాబాద్ ప్రాంతంలో కొంత మంది గంజాయి విక్రయిస్తున్న సమాచారం మేరకు బుధవారం రాత్రి హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీలు చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు హుజురాబాద్ నుండి జమ్మికుంటకు వెళ్తూ పోలీసు వారిని చూసి భయపడుతూ పారిపోవుటకు ప్రయత్నించగా అనుమానంతో పోలీసు వారు వారిని పట్టుకొని విచారించారని తెలిపారు. కాగా వారు గత కొద్ది రోజులుగా గంజాయిని పట్టణంలోని కూలీలకు, చదువుకునే విద్యార్థులకు అమ్ముతు న్నారని తెలిపారు. గంజాయిని విక్రయిస్తున్న సైదాపూర్ మండలం రాములపల్లి గ్రామానికి చెందిన అజయ్, జమ్మికుంటకు చెందిన గండికోట గని లతో పాటు మైనర్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా వీరికి గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అరకు నుండి తీసుకొని వచ్చి సరఫరా చేస్తున్న హుజురాబాద్ పట్టణానికి చెందిన దండుగుల వెంకటేష్, పరశురాములు ల కోసం గాలింపు చేయగా వారు పరారీలో ఉన్నారని తెలిపారు. కాగా వారి వద్ద నుండి 560 గ్రాముల ఎండు గంజా యిని, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్ ప్రాంతంలో ఎవరైనా గంజాయిని కొనుగోలు చేసిన, విక్రయి ంచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

# వెల్ది గ్రామ ప్రజలకు జీవితకాలం రుణపడి ఉంటా

## - సర్పంచ్ రుద్రవరం లక్ష్మి - సాయికుమార్

**సూర్య - మానకొండూర్ :**

ఐదేళ్ల పాలనలో వెల్ది గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ, పాలకవర్గానికి జీవితకాలం రుణపడి ఉంటానని, సర్పంచ్ పదవి కాలం ముగిసినప్పటికీ తమ వంతు సేవలను ప్రజలకు అందిస్తామని వెల్ది గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మి – సాయికుమార్ అన్నారు.. బుధవారం గ్రామంలో సుమారు 60 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మి – సాయికుమార్ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఓపెన్ జిమ్ సెంటర్, ప్రభుత్వ హైస్కూల్లో ప్రహరీ గోడ, డైనింగ్ హాల్, (ఎస్సీ) ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్, ప్రహరీ గోడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం(మాల) మరమ్మత్తులు, బీసీ కాలనీలో సిసి రోడ్లు, గౌడ సంఘ నూతన భవనం తో పాటు పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు నాపై నమ్మకంతో ఓటేసి సర్పంచిగా గెలిపించిన ప్రతి ఒక్కరికి జీవితకాలం రుణపడి ఉంటానని తెలిపారు. ఐదేళ్ల పాలనలో గ్రామంలో ప్రజల సహకారతో ఎంతో అభివృద్ధి చేసుకున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ రుద్రవరం పద్మ – ప్రభాకర్, ఉప సర్పంచ్ ననుమాల రవీందర్, కార్యదర్శి సంపత్, వార్డు సభ్యులు నగునూరి ఇంద్ర ప్రసాద్, ననుమల బాబురావు, వెల్ది గంగారాం, పెంచాల రమ –నారాయణ, చింతల హేమలత రమేష్, గడమల్ల పద్మ ఆశయ, ఎడ్ల సుగుణ రామస్వామి, రుద్రవరం కుమార్, కో ఆప్షన్ సభ్యులు గడమల్ల రాజయ్య, ఎడ్ల కనక రెడ్డి, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతిలో నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలి

**సూర్యఎండపల్లి**

ఎండపల్లిగ్రామపంచాయతీ పరిధిలో నిధుల దుర్వినియోగం పై విచారణ జరపాలని కోరుతూ గ్రామానికి చెందిన మంతెన రాజు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఇప్పటివరకు చేయని పనులకు కూడా సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి నిధులు డ్రా చేశారని 15,16వ ఆర్థిక సంఘం నిధుల నుంచి సుమారు 3 కోట్ల రూపాయల వరకు నిధులు దుర్వినియోగం జరిగినట్టు ఆరోపించారు. గతంలో పంచాయతీ నిధులపై ఆర్టీఏ ద్వారా సమాచారం కోరగా తిరస్కరించారని ఆరోపించారు. నిధుల దుర్వినియోగంపై మాజీ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శుల పై జిల్లా పంచాయతి చేత విచారణ చేపట్టి నిధులను రికవరీ చేయాలని కలెక్టర్ కు వినతీ పత్రాన్ని అందజేశారు.